17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 02 ఏప్రిల్ 2024 | పేజీలు 12

## తాడిపత్రిలో పెద్ద మొత్తంలో
# నగదు స్వాధీనం
## అసలు ఆ డబ్బు ఎక్కడిది..?



బంగారం కోసం తీసుకెళ్తున్నానని చెప్పిన హాజీవలి

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన అడిషనల్ ఎస్పి రామకృష్ణ

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిర్వహించిన తనిఖీల్లో భాగంగా తాడిపత్రి పట్టణంలో పోలీసులు భారీ నగదును స్వాధీనం చేసుకు న్నారు. పట్టణ పరిధిలోని బస్టాండ్ సర్కిల్ లో పోలీసులు, ఎన్నికల అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో హాజీవలీ తో పాటు మరో ఇద్దరు మహిళలు అనుమాన స్పదంగా కనిపించడంతో తనిఖీలు చేశారు. పెద్ద మొత్తంలో రూ. కోటి 31 లక్షల పైగా పట్టు పడటంతో తాడిపత్రిలో చర్చనీయాం సంగా మారింది.

మిగతా 2లో

## జననేత జగన్‌కు
# జననీరాజనం..



బస్సు యాత్రలో కిక్కిరిసిన అభిమానం...

జై జగన్ నినాదాలతో మార్మోగిన పట్టణం..

### అభివాదం చేస్తూ... ఆశీర్వాదం కోరిన సీఎం

ఉమ్మడి అనంత జిల్లాలో విజయవంతంగా ముగిసిన వైసిపి బస్సు యాత్ర

**కదిరి, మేజర్ న్యూస్**

2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉమ్మడి అనంత జిల్లాలో తలపెట్టిన బస్సు యాత్ర విజయవంతంగా ముగిసింది. సోమవారం బస చేసిన సంజీవపురం నుండి ప్రారంభమైన బస్సు యాత్ర ముదిగుబ్బ మీదుగా కదిరి పట్టణానికి చేరుకుంది. జననేత జగన్ కు జననీరాజనం లభించింది. ఇసుక వేస్తే రాలనంత ప్రజలు రావడంతో అభిమానం కిక్కిరిసింది. జై జగన్ నినాదాలతో కదిరి పట్టణం మార్మోగింది.

## బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ



### ప్రజా సంక్షేమం,అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యం : జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం,అభివృద్ధి చంద్రన్న తోనే సాధ్యం అంటూ తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి తాడిపత్రి పట్టణంలోని పాతకోటలో సోమవారం పర్య టించారు. బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ వార్డులో ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ బిజెపి, జనసేన నాయకులతో కలిసి పర్యటిం చారు. ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఇవ్వగల ఏకైక వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని అలాగే అన్ని వర్గాల అభివృద్ధి చెందేలా మేనిఫెస్టో ప్రకటించారని తెలిపా రు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపుని చ్చారు.ఈ కార్యక్ర మంలో పాతకోట బూత్ ఇన్చార్జ్ బబ్బు, టిడిపి కార్యకర్తలు, టిడిపి నాయకులు, బిజెపి నాయకులు,జెసి అభిమానులు, జనసేనానాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలకు అనుమతులు లేవని డీఈవో తెలిపినా..
తొలగించని హోర్డింగ్స్...

డబ్బులు చెల్లిస్తే..
ఎలాంటి హోర్డింగ్స్
అయినా వేసుకోవచ్చా...

## ఎడిపై హోర్డింగ్స్‌పై
# ఎందుకో అంత ప్రేమ..

హోర్డింగ్స్ చూసి..
అడ్మిషన్లు పొంది..
విద్యార్థులు మోసపోతే
ఎవరిది బాధ్యత...

అనంతపురం వడియం పేట వద్ద ఎడిపై వరల్డ్ స్కూల్ సంస్థ ఏర్పాటు చేశారు. ఈ విద్యా సంస్థకు ఎలాంటి అనుమతులు లేకపోయినా.. హంగు ఆర్భాటాలు గ్రాఫిక్స్‌తో ఫ్లెక్సీలను రూపొందించి నగరమంతా హోర్డింగులు వేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకపోయినా 2024-25 అడ్మిషన్స్ ఓపెన్ అని బహిరంగ ప్రకటన చేశారు. నిబంధనలను తుంగలోకి తొక్కుతూ వేలాది రూపాయల ఫీజుల వసూళ్లకు తెరదీశారు.




క్లాక్ టవర్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన ఎడిపై హోర్డింగ్స్



అనుమతులు లేవని నగరపాలక సంస్థ కమిషనర్‌కు డిఈఓ పంపిన లేఖ

04

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**

దీంతో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు ఆందోళన బాట పట్టాయి. ఎడిపై వరల్డ్ స్కూల్ కు అసలు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని ఈ పాఠశాలలో అడ్మిషన్లు చేయిస్తే విద్యా శాఖ బాధ్యత వహించదని డిఈవో వరలక్ష్మి మార్చి 30వ తేదీ పత్రిక ప్రక టన ద్వారా తల్లిదండ్రు లకు సూచన చేశారు. అంతకంటే ముందు మార్చి 16వ తేదీన నగరపాలక సంస్థ కమిషనర్‌కు



## స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీకి
# పనిచేస్తాం

కుర్లపల్లి గ్రామస్తులు స్పష్టీకరణ

తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

పార్టీకి అన్ని విధాలుగా సహకరిస్తాం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గం మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్ట, కళ్యాణదుర్గం మండలం కుర్లపల్లి గ్రామాలకు చెందిన పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పార్టీ గెలుపు కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు. తాము స్వచ్ఛందంగా పార్టీ కోసం పనిచేస్తామని ఆయన కు హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర అభ్యున్నతికి తెలుగుదేశం

మిగతా 04

## ప్రత్యేక అవసరాల పిల్లల కోసం అధునాతన ఉపకరణాలు..

### - సమగ్ర శిక్ష ఏపీసి వరప్రసాద్ రావు..



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు వారి వైఖల్లి తీవ్రతను బట్టి అధునాతనమైన ఉపకరణాలను అందజేస్తామని సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త శ్రీజ వరప్రసాదరావు తెలిపారు. గుత్తి భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆడియాలజీ, ఆర్థోపెడిక్ , నరాల సమస్యలు గల పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించిన సందర్భంగా ఏపీసి హాజరై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ఐదు కేంద్రాలలో ఈ వైకల్య మాపన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమగ్ర శిక్ష ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం వివిధ కార్యక్రమాలను చేపడుతుందని, అందులో భాగంగా అధునాతన ఉపకరణాలను పంపిణీ చేయనున్నట్లు వరప్రసాద్ రావు తెలిపారు. గుత్తిలో దాదాపు 150 మంది పిల్లలకు వైకల్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సహిత విద్య కోఆర్డినేటర్ షమ, ఆల్టర్నేటివ్ స్కూల్ కోఆర్డినేటర్ కే గోవిందరెడ్డి, గుత్తి మండల విద్యా శాఖ అధికారి మనోహర్ , వైద్య నిపుణులు,స్పెషల్ ఎడ్యుకేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన కార్యకర్తలను పరామర్శించిన నవీన్ చౌదరి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్** : అనంతపురం జిల్లా కంబదూరు మండలం మర్రిమాకులపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చిన్నరామన్న, అతని భార్య జయమ్మ రోడ్డు ప్రమాదనికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సోదరుడు అమిలినేని ఎర్రిస్వామి, అల్లుడు నవీన్ చౌదరి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## వాల్‌బాల్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులుగా ఆర్.డి.ప్రసాద్ ,చందన అన్వర్ బాషా

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా విజయవాడకు చెందిన అర్.డి ప్రసాద్ ,కార్యదర్శిగా అనంతకు చెందిన చందన అన్వర్ బాషా,కోశాధికారిగా విజయవాడ చెందిన కృష్ణ రెడ్డి నియమితుల య్యారు. ఇటీవల హర్యానాలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలో ఆంధ్రప్రదేశ్ సంఘ బాధ్యత లను వాల్ బాల్ అసోసియేషన్ ఇండియా బృందం వీరికి అప్పగించింది. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సంఘాలను ఏర్పాటు చేస్తామని, వాల్ బాల్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం జరిగే స్కూల్ గేమ్స్ లో వాల్ బాల్ గేమ్ కు చోటు దకుతుందన్నారు.



**ఆర్‌డి ప్రసాద్ వాల్‌బాల్ రాష్ట్ర అధ్యక్షులు**



**చందన అన్వర్ భాష వాల్‌బాల్ రాష్ట్ర కార్యదర్శి**

## కురుగుంటలో పరిటాల సునీతమ్మకు ఘన స్వాగతం

### భారీ గజమాలతో టిడిపి నాయకులు, కార్యకర్తలు సన్మానం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : రాప్తాడు నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీతమ్మ సోమవారం అనంతపురం రూరల్ మండలం కురుగుంట పంచాయతీలో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి ఘన స్వాగతం లభించింది. వందలాది మంది టీడీపీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి పూలమాలతో ఘన స్వాగతం పలికారు. కురుగుంట గ్రామ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో భారీ గజమాల తో సునీతమ్మను ఘనంగా సన్మానించారు. అనంతరం పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధి , ప్రజల సంక్షేమం మరోసారి రాష్ట్రంలో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలిపారు. తనను గెలిపిస్తే కురుగుంట గ్రామపంచాయతీలో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తానని, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇప్పిస్తానని, తాగునీటి సమస్య లేకుండా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని స్వర్ణ యుగం వైపు నడిపించే సారథి చంద్రబాబు

### అనుభవం బాధ్యత ఉన్న చంద్రన్న చేసే పోరాటానికి తోడుగా నిలుద్దాం

### జగన్ అసమర్థ అవినీతి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది

### టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

**కంబదూరు, మేజర్ న్యూస్** : మండలంలోని సోమవారం కోటగుడ్డం గ్రామాల యందు ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. రోడ్ షో కార్యక్రమంలో భాగంగా టిడివి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి ఆమిలినేని సురేంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను రాతియుగం నుండి స్వర్ణ యుగం వైపు నడిపించే రథసారథి మనందరి నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. దేశంలో అనుభవం బాధ్యత ఉన్న నేతగా మనకోసం చంద్రబాబు నాయుడు చేసే పోరాటంలో ప్రజలంతా అండగా ఉండాలని గత ఐదేళ్ల కాలంలో అసమర్థ అవినీతి పాలనతో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో అన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే మన రాష్ట్రం వెనుకబడిపోయిందని ప్రజల కోసం పోరాటం చేస్తూ ప్రజల ప్రశంగా నిలబడే దార్శికుడు చంద్రబాబు నాయుడు అని యువత భవితకు కొండంత భరోసా ఇస్తూ వారి భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ మంచి ప్రణాళికతో గ్యారెంటీ



ఇవ్వడం జరిగిందని మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణమే కాకుండా వారి జీవన ప్రమాణాలను పెంపొందించడం కోసం సూపర్ సిక్స్ పథకాలను తీసుకురావడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజాభివృద్ధి చెందే దిశగా పనిచేస్తానని టిడిపి బిజెపి జనసేన కూటమి అధికారంలోకి రాగానే నియోజకవర్గంలోని 114 చెరువులకు నీరు అందిస్తానని అన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అదేవిధంగా చంద్రన్న సంక్షేమ పథకాలు రద్దు చేసిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డిదని విమర్శించారు. నాటి చంద్రన్న ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్లు పండుగ కానుకలు యువతకు నిరుద్యోగ భృతి విదేశీ విద్య చంద్రన్న బీమా రైతు రుణమాఫీ అన్నదాత సుఖీభవ పసుపు కుంకుమ ఆదరణ లాంటి అనేక చంద్రన్న సంక్షేమ పథకాలు రద్దు చేసిన ప్రభుత్వం కూడా జగన్మోహన్ రెడ్డిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ చౌదరి, తెలుగుదేశం పార్టీ బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాడిపత్రిలో పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం

మొదటి పేజీ తరువాయి



**వివరాల్లోకి వెళ్తే** : తాడిపత్రి లోని మెయిన్ బజార్ చెందిన షేక్ ఖాజీ మస్తాన్ వలి వద్ద 1 కోటి 31లక్షల 35 వేల 750 నగదు ను పోలీసులు స్వాధీనం చేసుకుని అతనితో పాటు మరో ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేశారు. తాడిపత్రి పట్టణానికి చెందిన ఫేక్ మస్తాన్ వలి వృత్తి ధనియాల వ్యాపారం చేసేవారని .కడప జిల్లా పొద్దుటూరు లో కొత్తగా ఇల్లు కొనుగోలు చేశారని. ఇంటి రిజిస్ట్రేషన్ కోసం డబ్బులు తీసుకొని పోతుండగా పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు. సెబ్ అడిషనల్ ఎస్పీ రామకృష్ణ తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ షేక్ ఖజా మస్తాన్వలి, షేక్ ఖాజీ నసి మున్నిసా, చిన్నకోట్ల రషీదా లు కలిసి కేరళ, మహారాష్ట్ర తదితర ప్రాంతంలో తక్కువ ధరకు బంగారు కొనుగోలు చేసి తాడిపత్రికి వచ్చి బంగారు విక్రయిస్తూ ఉంటారని ,వారు బంగారు కొనుగోలు చేయడానికి వెళుతుండగా ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీలలో పట్టుబడ్డారన్నారని సెబ్ అడిషనల్ ఎస్పి రామకృష్ణ వెల్లడించారు.

## నవోదయకు ఉరవకొండ విద్యార్థి ఎంపిక



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : పట్టణానికి చెందిన బి. కేశవ నవోదయకు ఎంపికయ్యారు. ఇటీవల ఆరో తరగతి ప్రవేశానికి నిర్వహించిన లేపాక్షి నవోదయ ప్రవేశ పరీక్షలో విద్యార్థి కేశవ ప్రతిభా చాటినట్లు శిక్షణ ఉపాధ్యాయులు డి. వెంకటరమణ సోమవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రతిభ స్టడీ సర్కిల్ నిర్వాహకులు వెంకటరమణ ను విద్యార్థి తల్లిదండ్రులు సత్కరించారు.

## మండల నాయకులను కలిసిన ఎంపీ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ

**కనేకల్లు, మేజర్ న్యూస్** : అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ రాయదు ర్గం నియోజికవర్గం కణేకల్ క్రాస్ క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ నివాసంలో కణేకల్ మండల నాయకులు కార్యకర్తలని సోమవారం కలిశారు. తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థిగా నిలబడుతున్నానని తనకు మండల నాయకులంతా కలిసికట్టుగా పనిచేయని నాయకులను కోరారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు, మండల కన్వీనర్ కల్వకుర్తి లాలెప్ప, బిటి రమేష్, కవిట్టు మాబు, వెంకటేశులు, చౌదరి మిల్ చంద్రశేఖర్, గుప్తా రైతు డిపో చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి లాక్రోస్ క్రీడలో రాణించిన శ్రీరంగాపురం క్రీడాకారుడు

### హర్షం వ్యక్తం చేసిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్, సభ్యులు



**శెట్టూరు, మేజర్ న్యూస్** : ఆంధ్రప్రదేశ్ తరపున ఆగ్రాలో జరిగిన జాతీయ స్థాయిలో జరిగిన లాక్రోస్ క్రీడాల్లో శ్రీరాంగాపురానికి చెందిన సంతోష్ ఎంపికయ్యారు. అయితే అక్కడికి వెళ్లేందుకు ఆర్థిక స్తోమత లేక ఇంటిలో ఉండిపోయాడు. స్నేహితుల ద్వారా విషయం తెలుసుకున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆ క్రీడా కారుడికి ఆర్థిక సహాయం అందించారు. దీంతో సంతోష్ ఆగ్రా కు వెళ్లి లాక్రోస్ క్రిడలో రాణించి రన్నర్ గా నిలిచారు. దీంతో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ తరుపున హర్షం వ్యక్తం చేశారు. చదువుకు, క్రీడలకు పేదరికం అడ్డు కాకూడదు అని అన్నారు. అందుకోసం నిరుపేద కుటుంబాలకు సాయం చేస్తున్నా అని అన్నారు.

## సొంత నిధులతో ర్యాంపు ఏర్పాటు

### - ఉరవకొండ రోడ్డు యువత ఆదర్శం



**కనేకల్లు, మేజర్ న్యూస్** : కణేకల్ మండల కేంద్రంలోని ఉరవకొండ రోడ్డు యువత తమ సొంత నిధులతో ర్యాంప్ ఏర్పాటు చేసుకొన్నారు. నాగులకట్ట ప్రక్కన్న రహదారికి ర్యాంప్ లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడేవారు. ఈ విషయాన్ని గమనించిన యువత తమ సొంత నిధులతో ర్యాంపు ఏర్పాటు చేసుకొన్నారు. పోలవరం స్థానికులు ఉరవకొండ రోడ్డు యువతను ప్రత్యేకంగా అభినందించారు. మండలంలోని ఉరవకొండ రోడ్డు యూత్ అంటే అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. యూత్ అంటేనే మత్తుకు అల్లరి చిల్లర పనులు, యుక్త వయసులో ఏమీ కనపడదు మీకు అనే వాళ్ళు చాలామంది ఉన్నారు. కానీ ఉరవకొండ రోడ్డు యువత మాత్రం దానికి భిన్నంగా మంచి పనులు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సనాతన ధర్మం లో భాగంగా పీర్ల పండగ మరియు వినాయక చవితి, నాగల చవితి పండగలను ఈ యువత ప్రత్యేకంగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం వీర జవాన్లకు నివాళులుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి దేశభక్తిని చాటుకోవడంలో ఈ యువత ముందు ఉంటుందని అంటారు. అందరూ పంచాయతీ అధికారులు చేయవలసిన ఈ పనిని తమ సొంత నిధులతో యువత రాంప్ వేసుకోవడం ద్వారా ఈ కాలనీ ప్రజలకు రాను పోను చాలా సౌకర్యంగా ఉంటుందని పలువురు అభినందించారు.

# ఇంటింటికి మంచి నీరు అందిస్తాం..

### అమిలినేని యశ్వంత్



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రతి ఇంటికి కుళాయి వేయించి మంచి నీరు అందించి ఇబ్బంది లేకుండా చూస్తామని కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు తనయుడు అమిలినేని యశ్వంత్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక జనసేన నాయకులు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి మున్సిపాలిటీ పరిధిలోని మారెంపల్లి కాలనీలో ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలాని అభ్యర్థించారు. కళ్యాణదుర్గంలో అనేక ఇబ్బందులు ఉన్నాయని వాటిని అధిగమించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి అవకాశం కల్పించాలని కోరారు.

# కోడిపల్లిలో టిడిపి శ్రేణులు ఎన్నికల ప్రచారం



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోడి పల్లి గ్రామంలో సోమవారం నాడు ఉదయం టిడిపి శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కోడపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ గురించి ప్రజలకు వివరించి, కరపత్రాలను పంచారు. రానున్న ఎన్నికల్లో బిజెపి జనసేన టిడిపి కూటమిలో భాగంగా అసెంబ్లీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్నది వైకాపా అరాచక పాలన నుండి రాష్ట్రానికి విముక్తి కలిగించాలని ప్రతి ఒక్క పౌరుడు దీనిని దృష్టిలో పెట్టుకుని రాబోయే తరానికి మేలు జరగాలంటే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగలింగారెడ్డి, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, తెలుగుదేశం మాజీ కన్వీనర్ లు మారుతి ప్రసాద్, చోళ సముద్రం ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామాంజనమ్మ, కోడిపల్లి ఎంపీటీసీ గంగాధర్, జయ కృష్ణారెడ్డి, కోడిపల్లి నాగార్జున, సిటీ ఆంజనేయులు, అశ్వర్థ నారాయణ, బాబావాలి ,సతీష్, గంగిరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ లబ్ధిదారులకు ఇబ్బంది పెట్టడం పద్ధతి కాదు : సీపీఐ నాయకులు




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** బీటీ పకీరప్ప నియోజకవర్గ భవన్ (సీపీఐ కార్యాలయం) నందు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహేష్, సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రసాదు, పుల్లయ్య, ఎఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట్ నాయక్, రైతు సంఘం నాయకులు ఉమర్ భాషా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలో పింఛన్ పంపిణీ విధానాన్ని అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు రెండు వేరు. వేరు విధానాలను తీసుకొని వచ్చి పింఛన్ లబ్ధిదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారన్నారు. పింఛను లబ్ధిదారులకు ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని అధికార, ప్రతిపక్ష పార్టీలకు తెలియజేస్తున్నామన్నారు. పింఛన్దారులకు గత ఐదు సంవత్సరాల నుండి ఇంటికాడే పింఛన్లు తీసుకునే విధానాలకి అలవాటపడ్డారు. మరి ఎన్నికల అధికారి వార్డు వాలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేయరాదని ఆదేశాలను జారీ చేసింది. దీన్ని సిపిఐ పార్టీగా స్వాగతిస్తున్నామని, పింఛన్ ఇచ్చే విధానాల్లో గ్రామాల్లో మూడు, నాలుగు గ్రామాలు కలిపి ఒక గ్రామ సచివాలయం ఉంటుందన్నారు.ఈ విధానాన్ని అవలంబిస్తున్నారు. దాని బదులు ప్రతి గ్రామంలో ప్రధానికూడాల్లో పింఛన్దారులకు పంపిణీ చేయాలని సిపిఐ పార్టీగా కోరుతున్నామన్నారు. అదేవిధంగా గత రెండు సంవత్సరాల క్రితం నుండి సిటిజన్ ఔట్రీచ్ ప్రోగ్రాం ద్వారా ఒక సెక్రటరీకి ఇద్దరు వాలంటరీ కలుపుకొని ఆ ప్రాంతాల్లో ప్రజా సమస్యలు కనుక్కున్నారు. కాబట్టి ఆ విధంగా సెక్రటరీల ద్వారా పింఛన్ పంపిణీ చేస్తే సులువుగా పింఛన్ పంపిణీ చేయవచ్చు. అదే విధంగా తంబ్ వేసి పింఛన్ ఇచ్చే విధానానికి బదులు పింఛన్ లబ్ధిదారున్ని సంతకముతో పింఛన్ పంపిణీ చేయాలని సిపిఐ పార్టీగా కోరుతున్నామన్నారు. సకాలంలో పంపిణీ విధానాన్ని పూర్తి చేయాలని, ఏప్రిల్, మే వేసవికాలం కాబట్టి వడదెబ్బలకు గురి కాకుండా పింఛన్ పంపిణీ విధానాన్ని కొనసాగించాలని సిపిఐ పార్టీగా కోరుతున్నామన్నారు.

# చంద్రబాబు తోనే గ్రామాల అభివృద్ధి

### యువతను సమన్వయం చేసుకొని మంచి మెజార్టీ సాధించండి

### టిడిపి సీనియర్ నాయకులు రాజగోపాల్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సోమవారం యాటకల్లు గ్రామం నందు టిడిపి సీనియర్ నాయకులు రాజగోపాల్ గ్రామంలోని యువతి యువకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని యువతను నాయకులు అందరూ సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు నేడు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి ముఖ్యమంత్రి కావాలని అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో ఉన్నటువంటి 114 చెరువులకు నీరు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్రంలో నేడు నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని దానిని అధిగమించాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని గత ఐదు సంవత్సరాలలో ఏ ఒక్క ఫ్యాక్టరీ కూడా ఆంధ్రప్రదేశ్ కు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో నేడు విద్యాభ్యాసం పూర్తి చేసుకుని లక్షల్లో నిరుద్యోగులు ఉన్నారని దాన్ని గుర్తుపెట్టుకుని బాగా ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని టిడిపి బిజెపి జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ప్రయాణం ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు గల బీసీ మహిళలకు ప్రతినెల రూ 1800 యువతకు 20 లక్షల ఉద్యోగాలు బిసి డిక్లరేషన్ ద్వారా బీసీలకు రక్షణ కల్పించడం 50 సంవత్సరాలకే బీసీలకు నెల నెల 4000 పింఛన్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థి ఆమిలినేని సురేంద్రబాబును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి, మాజీ మండల అధ్యక్షులు గురు ప్రసాద్, బీసీ సెల్ నాయకులు నగేష్ యాదవ్, అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్, మండలంలోని తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థి రామ్ చరణ్ వైద్య చికిత్సకు

# నగదు అందజేత

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం అర్బన్ 74 ఉడేగోళం



గ్రామంలో గత నెల 11వ తేదీన రోడ్డు యాక్సిడెంట్ కు గురైన విద్యార్థి రామ్‌చరణ్ దాదాపు రెండు మూడు రోజులు బళ్లారి ఓపిడి హాస్పిటల్ చికిత్స తీసుకొని మెరుగైన చికిత్స కోసం బెంగళూరు వెళ్లాలని వైద్యులు సూచిస్తే తల్లిదండ్రులకు ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో దాతలను ఆశ్రయించడం జరిగింది. రాయదుర్గం తాలూకవ్యాప్తంగా కనేకల్ మండలంలో ఉన్న కొంతమంది వ్యక్తులు రాయదుర్గం ఉపాధ్యాయులు, విద్యార్థి యువజన సంఘాలు, విలేకరులు, పోలీస్‌లు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలు కొంతమంది వ్యాపారస్తులు దాదాపు విద్యార్థికి లక్షకు పైగా నగదును వారి ఖాతాలోకి ఫోన్ పే ద్వారా పంపించడం జరిగింది. . కోమలో ఉన్నటువంటి రాంచరణ్ బెంగళూరు వెళ్లే లోపు సీరియస్ అవుతుంది అని కర్నూల్ అమెలిన్ హాస్పిటల్ కి తరలించాలని వైద్యులు సూచిస్తే అక్కడ ఉన్న వైద్యులు దాదాపు ఒక రోజుకు గాను 30 వేల రూపాయలు ఖర్చు అవుతుందని ఆరోగ్య శ్రీ క్రింద ఐదు రోజులు మాత్రమే చూస్తామని తరువాత మీరు బెంగళూరుకి వెళ్ళవలసి ఉంటుందని తెలియజేశారు. దాతలు ఎవరైనా ఉంటే సహాయం చేయాలని కుటుంబ సభ్యులుకోరుతున్నారు. సోమవారం నగదును అందజేసిన కార్యక్రమంలో పాల్గొన్న స్వధర్మ సేవా సంస్థ అధ్యక్షులు కల్గొడు మనోజ్, ఏఐవైఫ్ తాలూకా అధ్యక్షులు కోట్రెష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బంగి శివ, అంబేద్కర్, రక్త దాతలు మురళి, నాదే అల్లీ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

### ఎన్నికల ప్రచారంలో రంగయ్య పిలుపు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పేద ప్రజల అభివృద్ధి జరగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఎన్నికచేసుకోవాలని కళ్యాణదుర్గం వైసిపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, మండల ఉపాధ్యక్షురాలు లక్ష్మీ అజయ్ బాబు, గ్రామసర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి, ఎంపిటిసి గంగమ్మ, హనుమంత రాయుడు, ఆధ్వర్యంలో రంగయ్యకు పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం గడపగడపకు కలియ తిరుగుతూ వైసిపి అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదినేని ఉమామహేశ్వర్ నాయుడు, జెడ్పిటిసి రాధాస్వామి, ఎంపీపీ కమలనాగరాజు, మండల ఉపాధ్యక్షులు భీంరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి సింగల్ విండో అధ్యక్షులు వన్నూర్ రెడ్డి, కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తెనగల్లు లింగప్ప, మండలంలోని తాజా, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు వైసిపి ప్రజాసంఘాల, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పార్టీ విజయమే లక్ష్యం



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలోని మారంపల్లి కాలనీలో అమిలినేని సురేంద్రబాబు తనయుడు అమిలినేని యశ్వంత్ ను జనసేన పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ ఘనంగా సన్మానించారు. సోమవారం సాయంత్రం మారంపల్లి కాలనీలో అమిలినేని సురేంద్రబాబు ను గెలిపించాలని కోరుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి ఉమ్మడి తెలుగుదేశం జనసేన అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు విజయమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలియజేశారు.

# నేత్రదానం

### సాయిట్రస్ట్ ద్వార ఎల్.వి ప్రసాద్ కు నేత్రదానం చేసిన అనుమల ఆదినారాయణ కుటుంబ సభ్యులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** పాతఊరులోని మంజు క్లాత్ స్టోర్ యజమాని అనుమల మంజునాథ్ తండ్రి అనుమల ఆదినారాయణ అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందిగా ఈ విషయం తెలుసుకున్న సాయి ట్రస్ట్ సిబ్బంది మృతుని కుటుంబ సభ్యులను సంప్రదించి నేత్రదానం పై అవగాహనా కల్పించారు. అనంతరం సాయి ట్రస్ట్ ద్వార ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్ కు నేత్రదానం చేయుటకు వారు అంగీకరించారు. అనంతరం ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్ చెందినా ఆప్తమాలిక్ అసిస్టెంట్ నరేష్ ఆధ్వర్యంలో రెండు నేత్రాలను సేకరించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ప్రశంస పత్రాన్ని అందచేయడం జరిగింది. నేత్రదానం చేయదలచిన వారు డా. విజయసాయి కుమార్ , ప్రెసిడెంట్ సాయి ట్రస్ట్, – 8712345520, 9666756921 నందు సంప్రదించగలరు. ఈ కార్యక్రమం లో ఆర్య వైశ్య సంఘం సభ్యులు ప్రముఖ ఆడిటర్ అదిశేషయ్య, భూపాలం కిషోర్,నాగభూషణం, సాయి ట్రస్ట్ సభ్యులు నారాయణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులు లక్ష్మీపతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్...

### మిఠాయి తినిపించి బర్తడే విషెస్..



కాయగూరల లక్ష్మీపతికి మిఠాయి తినిపిస్తూ బర్తడే విషెస్ చెబుతున్న పవన్ కళ్యాణ్

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ నాయకులు కాయగూరల లక్ష్మీపతి పుట్టినరోజు సందర్భంగా పిఠాపురంలో పవన్ కళ్యాణ్ లక్ష్మీపతి కి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి లక్ష్మీపతి చేస్తున్న కృషిని పవన్ కళ్యాణ్ అభినందించారు. కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్, జనసేన నాయకులు వెన్నెల కృష్ణ, అడవాల మంజు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మురుగు, దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని 11వ వార్డులో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు తనయుడు అమిలినేని యశ్వంత్ సోమవారం పర్యటించారు. స్థానికంగా 11 వ వార్డులో ప్రయివేట్ పాఠశాల, కాలనీలో ఉన్న 100 ఇళ్ల వాళ్ళు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మురుగు నీరు పారక దుర్గంధంతో పాటు దోమలు వ్యాప్తి చెంది విషయం జ్వరాలు ప్రబలుతున్నాయని అధికారులు కనీసం స్పందించడం లేదని యశ్వంత్ కు తెలిపారు. తప్పకుండా అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. పక్కనే పాఠశాల ఉన్న అధికారులు, ప్రస్తుత ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం వహించడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలుగుదేశం పార్టీకి ఓటు.. భవిష్యత్తుకు బాట..

### ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబ సభ్యులు...



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం మంగళకుంట గ్రామంలో కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు భార్య రమాదేవి, కోడలు ఇషిత, సోదరి రాధా మాధవి, కుటుంబ సభ్యులు పర్యటించి ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయడం వలన మన బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని తెలిపారు. అభివృద్దే అజెండాగా పనిచేస్తామని భరోసా ఇచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎడిఫై హోర్డింగ్స్ పై ఎందుకో అంత ప్రేమ...

మొదటి పేజీ తరువాయి




అంబేద్కర్ సర్కిల్లో ఏర్పాటు చేసిన ఎడిఫై హోర్డింగ్స్

జిల్లా ఉప విద్యాశాఖ అధికారి అనంతపురం వారు ఎడిఫై పాఠశాల ప్రతిపాదనలను రిజెక్ట్ చేసినట్లు కూడా లేఖ పంపించారు. అయినా.. నగరపాలక సంస్థ అధికారులకు ఎడిఫై పాఠశాల అంటే ఎందుకో అంత ప్రేమ..? పాఠశాలకు అనుమతులు లేవని డీఈవో తెలిపినా.. హోర్డింగ్స్ తొలగించకపోవడం వెనక గల ఆంతర్యం ఏమిటి..? డబ్బులు చెల్లిస్తే.. ఎలాంటి హోర్డింగ్స్ అయినా వేసుకోవచ్చా...? హోర్డింగ్స్ చూసి.. అడ్మిషన్లు పొంది.. విద్యార్థులు మోసపోతే ఎవరిది బాధ్యత...? ఇలాంటి అనేక ప్రశ్నలకు నగరపాలక సంస్థ అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంటుంది కాదు కాదు చెప్పాల్సిందే.





## స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీకి పనిచేస్తాం

మొదటి పేజీ తరువాయి

పార్టీ అధికారంలోకి రావాలని కోరారు. తమ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా పెద్ద ఎత్తున కృషి చేస్తామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి అమిలినేని సురేంద్రబాబు తెలుగుదేశం పార్టీ కండువాని కప్పి ప్రత్యేకంగా వారిని సత్కరించారు. వారికి తన ప్రత్యేకతలను తెలియజేశారు.

## ఆ 2 సెంటర్లలో..

### ఓపెన్ ఇంటర్ ప్రాక్టికల్స్ లో చూచిరాతల పర్వం...

### ప్రభుత్వ రుసుము 3,000 అయితే రూ. 12,000 నుండి 18,000 వసూల్

### భోజనాలు టీలు జూసులు ప్రయాణ ఖర్చులకు రూ. 400 అదనం...



చూచి రాతలుగా సాగుతున్న ఓపెన్ ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** సార్వత్రిక విద్యాపీఠం పరీక్షలు ఎప్పుడు ఓపెన్‌గా జరుగుతాయన్న అపవాదు ఉండేది. అయితే శామ్యూల్ డీఈఓ గా పనిచేసిన సమయంలో ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణను రెగ్యులర్ పరీక్షల నిర్వహణ అంత పటిష్టంగా నిర్వహించడంతో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పడిపోయింది. ఈ క్రమంలోనే అనంతపురంలో జరగాల్సిన అడ్మిషన్లు కర్నూలు, కడప జిల్లాలకు తరలి వెళ్లాయని విద్యాశాఖ అధికారులు బాహాటంగానే చెబుతుంటారు. ఓపెన్ పరీక్షలలో కాస్త కాపీలు జరగడం సహజమే అంటుంటారు. అయితే మరి అవి ఏ స్థాయిలో అన్నదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా నిలుస్తున్నాయి. ఈ విధంగా చూచిరాత పర్వానికి తెరదీస్తూ కోఆర్డినేటర్లుగా చెప్పుకునే కొందరు వసూళ్ల పర్వాన్ని పరుగులెత్తించారు. ప్రభుత్వ నిర్ణీత రుసుము ప్రకారం రూ. 3,000 చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఒక్కో విద్యార్థి నుండి రూ. 12 వేల నుండి రూ. 18 వేల వరకు వసూళ్లు చేశారని తెలిసింది. ఇక హాల్ టికెట్ కు అదనంగా 1000 రూపాయలు. ఇక్కడితో ఈ వసూళ్ల దందా ఆగిందా అంటే అదీ లేదు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలలో కూడా కొనసాగింది. అనంతపురంలో నాలుగు సెంటర్లలో ఈ పరీక్షలు జరుగుతుండగా ఆ 2 సెంటర్లలో పై అధికారులు, ఇన్విజిలేటర్లు , సిబ్బంది టీలు భోజనాలు రవాణా ఖర్చులకు రూ. 400 వరకు వసూలు చేస్తున్నారని అభ్యర్థులు వాపోయారు.

ఇదే విషయమై విద్యార్థి సంఘాలు కూడా ఆయా కేంద్రాల వద్ద ఆందోళనలు చేశాయి. ఓవైపు పదవ తరగతి మూల్యాంకనం జరుగుతున్న కె ఎస్ ఆర్ పాఠశాల.., రాప్తాడు మోడల్ స్కూల్ కేంద్రాలుగా చూచిరాతలపర్వం విచ్చలవిడిగా జరగడం చూస్తే.. వసుళ్ళ ఆరోపణలకు సాక్షి భూతంగా నిలుస్తున్నాయి అనడంలో సందేహం లేదు. ఫిజిక్స్ కెమిస్ట్రీ బయాలజీ ప్రాక్టికల్స్ పరీక్షలు నేడు రేపు కూడా జరగనున్న నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.



## ప్రతి చెరువుకు సాగునీరు అందిస్తాం

### గడిచిన ఐదేళ్లలో ఎన్ని చెరువులు నింపారు

### నియోజకవర్గంలోని ప్రజలకు ప్రకాష్ రెడ్డి సమాధానం చెప్పాలి

### ప్రతి గ్రామానికి తాగునీరు ఇస్తాం

### మాటలతో కాలం గడపటం కాదు.. ప్రజల కష్టాలు చూశావా

### ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత

### నిధుల కొరతతోనే పింఛన్లు ఇవ్వకలేకపోతున్నారు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** టీడీపీ అధికారంలోకి వచ్చాక.. రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి చెరువుకు సాగునీరు, ప్రతి గ్రామానికి తాగునీరు ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఇవాళ అనంతపురం రూరల్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని చిన్నంపల్లి, కామారుపల్లి, బీసీ కాలనీ, సంతోష్ నగర్, మటన్ మార్కెట్, మల్లయ్య కాలనీ, కురుగుంట, %హా=% కాలనీ, రమణ కొట్టాలు, సునీతమ్మ కాలనీ, పాత ఎస్సి కాలనీల్లో సునీత ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు సునీతకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో సమస్యల్ని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం సునీత మాట్లాడుతూ నియోజకవర్గంలో హంద్రీనీవా కాలువ ఉన్నా... ఏ రోజు చెరువులకు నీరు ఇచ్చిన దాఖలాలు ఈ ఐదేళ్లలో లేవన్నారు. ముఖ్యంగా ప్రకాష్ రెడ్డి నియోజకవర్గంలో అన్ని చెరువులకు నీరు అందించానని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. పక్కనే కాలువ ఉన్నా.. చాలా చెరువులకు నీరు ఇవ్వలేని అసమర్థ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అన్నారు. అందుకే చాలా గ్రామాల్లో బోర్లు కూడా ఎండిపోయి.. తాగునీటికి కూడా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఈ ఐదేళ్ల పాటు అవినీతి మత్తులో ఉన్న ప్రకాష్ రెడ్డి ఇప్పుడే నిద్రలేచి.. రూరల్ కాలనీలకు తాగునీరు ఇస్తానంటూ బయలుదేరారని ఎద్దేవా చేశారు. ఇలాంటి మోసపు నాయకుల్ని ఇంటికి పంపే సమయం వచ్చిందని..ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు..

#### వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు

రాప్తాడు నియోజకవర్గంలో వైసిపి నుంచి టిడిపిలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా అనంతపురం రూరల్ మండలం, చిన్నంపల్లి పంచాయతీ, సంతోష్ నగర్ కి చెందిన వైకాపా మైనారిటి నాయకులు అల్లాబకష్, షేక్ ఫజల్ ఖాన్, షబ్బీర్, ఫకృద్దీన్ తదితరులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు...

#### నిధుల కొరతతోనే పింఛన్లు ఇవ్వలేకపోతున్నారు

ప్రతినెల అవ్వా తాతలకు అందాల్సిన పింఛన్ల సొమ్మును కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన ఘనుడు సీఎం జగన్ రెడ్డి అని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మార్చి 16 నుంచి 30వ తేదీ మధ్య ఈ 15రోజుల్లోనే ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టారని విమర్శించారు. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఫించన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులు కొరతే కారణం గాని ఎన్నికల కమిషన్, తెలుగుదేశం కాదన్నారు. ఏప్రిల్ 1వ తారీఖు నుంచే ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేయాలని జగన్ రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదని నిలదీశారు. 1.35 లక్షల మంది సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధప్రాతిపదికన ఫించన్లు ఇంటి వద్దే పంపిణీ చేయవచ్చన్నారు. ఏప్రిల్ 3వ తారీషు నుంచి పింఛన్లు పంపిణీ చేస్తారని మార్చి 28న సాక్షి దినపత్రికలో జగన్ రెడ్డి ప్రభుత్వం చెప్పిన వార్త వచ్చిందన్నారు. ఎందుకు ఇలా సాక్షిలో రాశారన్నది అందరికీ అర్థమవుతోందన్నారు. ఈ వాస్తవాన్ని కప్పిపెట్టి ఎన్నికల లబ్ది కోసం దుష్ప్రచారం చేస్తోందన్నారు. జగన్ రెడ్డి స్వార్ధ రాజకీయం వల్లే ఫించన్ దారులు, వాలంటీర్లు నష్టపోతున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకు రూ. 4,000 పింఛన్ అందిస్తుందన్నారు. ఒకవేళ ఈ 2నెలలు ఎవరికైనా పెన్షన్ అందుకుంటే అది కూడా కలిపి ఇస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని, వారికి మెరుగైన జీతం వచ్చేలా చూస్తామన్నారు.

## మసీదు హక్కుదారులపై వారి హుకుం ఏమిటి..

### - మాకు న్యాయస్థానం న్యాయం చేస్తుంది..

### - ముతవల్లి మెహెరాజ్ హుస్సేన్



పత్రాలను చూపుతున్న ముత్తు వల్లి మెహా రాజ్ హుస్సేన్

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని పాతూరు మజిదే ఫిర్దోస్ మసీద్ రిజిస్టర్ ముత్తు వల్లి మహారాజ్ హుస్సేన్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మసీదుకు తన తండ్రి అల్లా బకాష్ స్థలాన్ని కేటాయించి మసీదు నిర్మించి నాలుగు షాపింగ్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసి అభివృద్ధి చేశారన్నారు. తర్వాత మసీదు మెయింటెనెన్స్ ను తన పెద్దనాయన కుమారులు ఆయన షబ్బీర్, రఫీ తాజుద్దీన్ మహబూబ్ పీరాలకు ఇచ్చారని, ఆర్థిక అభివృద్ధి బాగా ఉండి డబ్బులు వస్తుండడంతో అలవాటు పడి డబ్బులను పక్కదో పట్టిస్తున్నారని ప్రజల ద్వారా తెలిసి వారిని మందలించగా దొంగ డాక్యుమెంట్లు సృష్టించారన్నారు. మా నాన్న కొన్న స్థలం డాక్యుమెంట్లు, ట్రస్ట్ కాపీలను తీసుకొని న్యాయం చేయాలని కోర్టును ఆశ్రయించామన్నారు. ఈ క్రమంలో తనను టార్గెట్ చేస్తూ మసీదులోకి రాకూడదని వేరే వారితో ఫోన్లు చేయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మీడియా వద్ద ముత్తు వల్లి మహారాజు హుస్సేన్ వాపోయారు. ఆదివారం సిఐ రెడ్డప్ప వారిని పిలిపించి కోర్టు డివిజన్ వచ్చేంతవరకు ఏమి చేయకూడదని చెప్పారన్నారు. వారు బెదిరింపు ధోరణి మార్చుకోకపోతే జిల్లా ఎస్పీ కలెక్టర్లకు ఫిర్యాదు చేస్తామని మెహరాజ్ పేర్కొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న

# టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఇంటింట ప్రచారం కార్యక్రమం నిర్వహిస్తూ.. ప్రతి గ్రామాన్ని చుట్టేస్తూ ప్రచార కార్యక్రమంలో దూసుకుపోతున్నారు. సోమవారం తలుపుల మండ లం బట్రేపల్లి, కుర్లి పంచాయతీల పరిధిలోని మూలపల్లి బట్రేపల్లి, సిద్ధగూరు పల్లి, రెడ్డివారిపల్లి, వీర పృగారిపల్లి, గ్రామాల్లో ఇంటింట ప్రచార కార్య క్రమాన్ని కొనసాగించారు. గ్రామాల వద్దకు ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట చేరుకో గాని మహిళలు హారతులు పట్టి గ్రామాల్లోకి స్వాగతిం చారు. ఇంటింటికి వెళ్లిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా అని చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను వివరిస్తూ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో తలుపుల మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పెన్షన్లు, రేషన్ బియ్యం అందేటట్లు చర్యలు చేపట్టాలి



అనంతపురం, మేజర్ న్యూస్ : ఎన్నికల షెడ్యూలు నేపథ్యం లో వలంటీర్ల ద్వారా పెన్షన్లు, రేషన్ పంపిణీ నిలిపివే యాలని ఎన్నికల కమీషన్ నిర్ణయించి నందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పేదలకు అందే ఏర్పాటు చేయాలని జిల్లాను సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వి. రాంభూపాల్ మాట్లాడు తూ వృద్దులు, మహి ళలు, వికలాం గులకు పెన్షన్లు అందించడానికి అవసరమైన సిబ్బందిని తక్షణం ఏర్పా టు చేసి ఇంటి దగ్గరే ఫెన్షన్ అందించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ కోరారు. ఎండలు తీవ్రంగా వుండడం తో పాటు పనులు లేవని ఈ స్థితిలో పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం, ఇతర సరుకుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ నెలలో ముఖ్యమైన ఉగాది, రంజాన్, శ్రీరామనవమి పండుగలు వున్నయన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం పేదల పథకాలను ఉపయోగించుకోవాలని చూడడం సరికాదన్నారు. ఫెన్సన్, రేషన్ సరుకుల పంపిణీ ఆలస్యమైతే ఆందోళన చేపడుతామని ఆయన తెలిపారు.

## శిశు మరణాలను పూర్తిగా తగ్గించండి

**– ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : శిశు మరణాలను పూర్తిగా తగ్గించేందుకు వైద్యులు ప్రత్యేక చొరవ చూపాలని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయన కార్యాలయంలో సోమ వారం నవజాత శిశు సంరక్షణ కేంద్రానికి సంబంధించిన వైద్యులు సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని ఆర్ ఎం ఓ లు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలతతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు నర్సులు, ఇద్దరు పారామెడికల్ పోస్టుల ఖాళీలు ఉన్న నేపథ్యంలో వాటిని భర్తీ చేసే విధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇతర అంశాలకు సంబంధించి వారితో చర్చించారు. నవజాత శిశు సంరక్షణ కేంద్రానికి వచ్చే ప్రతి చిన్నారిని అత్యంత జాగ్రత్తగా వ్యవహరించి మెరుగైన వైద్య చికిత్సలను అందించాలని సూచించారు. నవజాత శిశు సంరక్షణ కేంద్రానికి సంబంధించి ఇతర అంశాలను ఆయన దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలో చేరిక..

**– కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అమిలినేని అల్లుడు నవీన్**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందిన బోయ ఈరన్న, శివ కుమార్, వీరేంద్రల్ కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి లికళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు అల్లుడు నవీన్ చౌదరిలి వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో శెట్టూరు మండల టీడీపీ బీజేపీ జనసేన సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా

**కదిరి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో సోమవారం కదిరి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా వైసిపి లోకి చేరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్తర్ చాంద్ భాషాకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆదివారం తెలుగు దేశం పార్టీకి మాజీ ఎమ్మెల్యే అత్తార్ రాజీనా మా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలలో మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ భాష బలమైన నాయ కుడిగా ఇప్పటికే గుర్తింపు పొందడం జరిగింది. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలోకి మాజీ ఎమ్మెల్యే అత్తర్ చేరడంపై ఆయన అనుచరులు అభిమా నులు హర్షం వ్యక్తం చేశారు. కదిరి నియోజ కవర్గంలో రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి టీఎస్ మక్బుల్ అహ్మద్ గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే అత్తర్ పేర్కొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

కదిరి, మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కదిరి పట్టణ సమీపంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం సాయంత్రం పవిత్ర రంజాన్ మాసం సంద ర్భంగా కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ హమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముఖ్య మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ముస్లిం మైనార్టీ సోదరులకు నమస్కారం తెలియ జేశారు. అనంతరం విందు కార్యక్రమంలో ముఖ్య మంత్రి పాల్గొ న్నారు. ఆపై ముస్లిం మత పెద్దలు ఆధ్వ ర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల సైతం ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సంద ర్భంగా అని ముస్లిం సోదరులకు ముం దుగా రంజాన్ పర్వది న శుభాకాంక్షలు ము ఖ్యమంత్రి తెలియజే శారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ మత పెద్దలతో పాటు, నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.





## వైభవంగా శ్రీవారి తీర్థవాది.. శ్రీవారికి చక్రస్నానం..

**– ఆనందోత్స వాలతో వసంతాలు చల్లుకున్న భక్తులు**

కదిరి, మేజర్ న్యూస్: బ్రహ్మోత్సవాలలో బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం తీర్థవాది కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీవారి భృగుతీర్థంలో శ్రీదేవి భూదేవి సమేతంగా కాద్రి లక్ష్మీనరసిం హస్వామి ఉత్సవ మూర్తులకు చక్ర స్నానం, స్థాపన, తిరు మంజనం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వా మివారిని తిరువీధులు గుండా ఊరేగింపు శ్రీవారి ఆలయం వద్దకు చేర్చారు. ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ వేద పండితులు శ్రీవారి కంకణాలు తొలగింప చేశారు. అనంతరం తరం శ్రీవారిని ఆలయంలో ఉంచి తలు పులు మూశారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా పట్టణానికి చెందిన స్థాయి అశ్వర్థ నారాయణ శెట్టి, సాయి ప్రభాకర్ గుప్త కుటుంబ సభ్యులు వ్యవహరించారు. శ్రీవారి తీర్థవాది సంద ర్భంగా భక్తులు పెద్ద ఎత్తున వసంతా లు చల్లుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి ,ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షల

# నిర్వహణ పట్ల హర్షం

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : కొత్త జిల్లా ఏర్పడిన సత్యసాయి జిల్లాలో అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ముగియడం పట్ల వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం డీఈఓ కార్యాలయంలో పగడ్బందీగా పరీక్షలు జరగడానికి కృషి చేసిన విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఎద్దుల రాఘవరెడ్డి, డిఇఓ మీనాక్షిని ఏడీలు నాగరాజు, రామకృష్ణ లను ఆ అసోసియేషన్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్టిఏ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కాడిశెట్టి శ్రీనివాసులు, పీవీ రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుం డా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి సజావుగా పరీక్షలు జరగడానికి కృషి చేసిన అధికా రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



## ఉద్యోగ, ఉపాధి కల్పనపై దృష్టి పెడతాం..

**– ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబ సభ్యులు**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండల పరిధిలోని ముచ్చర్లపల్లి, తిప్పనపల్లి గ్రామాల్లో కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సోదరి రాధామాధవి, కళ్యాణదుర్గం డాక్టర్ మచ్చన్న( హనుమంతప్ప) చిన్న కోడలు రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులు పర్యటించి ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు గారు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలోని 114 చెరువులకు నీరందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి కలపనపై ప్రత్యేక ద్రుష్టి సారిస్తామని పేర్కొన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థి అయిన ఆమిలినేని సురేంద్రబాబు అన్న సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆమిలినేని సోదరుడు ఎర్రి స్వామి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# నిధులు లేకపోవటంతో కొత్త డ్రామాలు

**-వాలంటీర్లను దూరం పెట్టమంది ఈసీ**
**-దానిని టీడీపీపై నెట్టే ప్రయత్నం**
**- నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 1వ తేదిన పింఛన్ల పంపిణీ చేసేందుకు ప్రభుత్వం వద్ద డబ్బు లేక వాటిని టిడిపి వైపు నెట్టుతూ దుష్ప్రచారం చేస్తున్నారని.. ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ తనకు సంబంధించిన కాంట్రాక్టర్లకు డబ్బు దోచి పెట్టి.. సీఎం జగన్ రెడ్డి కొత్త నాటకానికి తెర లేపారన్నారు. పైగా దీనిని ఎన్నికల్లో ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మార్చి 16 – 30 మధ్య 15రోజుల్లోనే ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టారని విమర్శించారు. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఫించన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులు కొరతే కారణం గాని ఎన్నికల కమిషన్, తెలుగుదేశం కాదన్నారు. పింఛన్ల పంపిణీకి వాలంటీర్లను ఉపయోగించకూడదని ఎన్నికల సంఘం ఆదేశాలు ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ విధానంలో కానీ ప్రభుత్వ ఉద్యోగులతో కానీ వెంటనే పింఛన్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. చీఫ్ సెక్రటరీ దీనిపై స్పందించాలన్నారు. వాలంటీర్లకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్లకు కొనసాగిస్తామని.. పార్టీలకు అతీతంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటుందన్నారు.

**బీజేపీ, టీడీపీ, జనసేన సమన్వయంతో ముందుకెళ్దాం...**

పొత్తులో భాగంగా ధర్మవరం టికెట్ బీజేపీకి కేటాయించిన నేపథ్యంలో ఎలా ముందుకెళ్లాలన్న దానిపై పరిటాల శ్రీరామ్ ఫోకస్ చేశారు. ఇవాళ బీజేపీ నాయకులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈనెల 4న కూటమి అభ్యర్థి సత్యకుమార్ ధర్మవరం రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లు తదితర వాటిపై సమాలోచనలు చేశారు. ముఖ్యంగా ప్రచారంలో ఎలా ముందుకెళ్లాలన్న దానిపై చర్చించారు. ధర్మవరంలో జనసేన కూడా బలంగా ఉన్న నేపథ్యంలో ఆ పార్టీని కూడా కలుపుకుని ముందుకెళ్దామని నిర్ణయించారు. సత్యకుమార్ నియోజకవర్గంలోకి వచ్చిన తరువాత దీనిపై ఒక ప్రణాళిక ప్రకారం ప్రచారం నిర్వహించాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ఏ ప్రాంతంలో ఎవరికి బలం ఉందన్న అంశాలను కూడా చర్చించారు. మూడు పార్టీలు కొన్ని చోట్ల ప్రచారం నిర్వహించేలా.. మరికొన్ని చోట్ల విడిగా ప్రచారం చేసేలా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని నాయకులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సవితమ్మకు ఘన స్వాగతం పలికిన మల్లాపల్లి టిడిపి నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మకు మల్లాపల్లి తేదాపా నాయకులు ఘన స్వాగతం పలికారు. రెండవ రోజు పంచాయతీల సమీక్షా సమావేశానికి గోరంట్ల పట్టణానికి విచ్చేయుచుండగా మల్లాపల్లికి చేరుకోగానే తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలుకుతు పుష్పగుచ్చాలు అందజేసి ఆమెను సన్మానించారు. తెలుగుదేశం జిందాబాద్, చంద్రబాబునాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, పార్థసారథి నాయకత్వం వర్ధిల్లాలి, సవితమ్మ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు ఇచ్చారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయడంతో పాటు భారీ మేజార్టీ వచ్చేటట్లు పాటుపడతామని ఈ సందర్భంగా ఆమెతో వారు తెలిపారు. అనంతరం ఆమె వెంట సమీక్షా సమావేశానికి తరలి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దేవా నరసింహప్ప, పెనుకొండ నియోజకవర్గ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ఖాన్, మల్లాపల్లి పంచాయతీ అధ్యక్షుడు శ్రీధర్, గంగిరెడ్డి, నాగిరెడ్డి, గంగిరెడ్డితో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

**జగన్ రెడ్డి స్వార్థ రాజకీయం వల్లే**

# ఫించన్ దారులు, వాలంటీర్లు నష్టపోతున్నారు

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెన్షన్ సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు రూ. 13వేల కోట్లు మార్చి 16–30 మధ్య 15 రోజుల్లోనే ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన జగన్ రెడ్డి అని పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అన్నారు. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఫించన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులు కొరతే కారణం గాని ఎన్నికల కమీషన్, తెలుగుదేశం కాదు ఏప్రిల్ 1వ తారీఖు నుంచే ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేయాలని జగన్ రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదని, ఖజానాలో నిధులు లేకనే కదా అని ప్రశ్నించారు. 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధప్రాతిపదికన ఫించన్లు ఇంటి వద్దే పంపిణీ చేయడం సాధ్యం టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకు రూ.4,000 పింఛన్ అందిస్తుంది. ఫించన్లు సకాలంలో ఇళ్ల వద్దనే పంపిణీ చేయకపోతే సీఎస్ జవహార్ రెడ్డి, సెర్ప్ సీఈవో మురళీధర్ రెడ్డి సీఎం జగన్మోహన్ రెడ్డిపై ఎన్నికల కమీషన్ తగు చర్యలు తీసుకోవాలి. లక్షా 35వేల మంది సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఫించన్లు ఒకటో తారీఖున వారి ఇంటికి చేర్చేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపాదికన చర్యలు తీసుకోవాలని టీడీపీ డిమాండ్ చేస్తోందన్నారు. వాలంటీర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించే విధంగా చేసి వందల మందిని సస్పెన్షన్లకు, వారిపై క్రిమినల్ కేసుల నమోదుకు జగన్రెడ్డి కారకుడయ్యాడు. వాలంటీర్లను ప్రజా సేవకులుగా కాక జగన్రెడ్డి తన పార్టీ కార్యకర్తల్లా దుర్వినియోగం పరిచినందునే ఎన్నికల కమీషన్ వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా పెట్టింది. పెన్షన్ దారుల పట్ల వైకాపాకు ఏ మాత్రం శ్రద్ధ ఉన్నా ఖజానాలో ఉన్న డబ్బు కాంట్రాక్టర్లకు దోచిపెట్టేవాడు కాదు. పింఛన్లకు నిధుల కొరత



పెట్టేవాడు కాదు. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఫించన్లు పంపిణీ చేయించకపోవడానికి కారణం నిధులు కొరతే గాని ఎన్నికల కమీషన్ కాదు. దీనికి రుజువు ఏప్రిల్ 3వ తారీఖు నుంచి ఫించన్లు పంపిణీ చేస్తారని మార్చి 28న సాక్షి దినపత్రికలో జగన్ రెడ్డి ప్రభుత్వం చెప్పిన వార్తను ప్రచురించింది. ఎందుకు ఇలా సాక్షిలో రాశారు. ప్రభుత్వం దగ్గర నిధులు లేకనే కదా. ఈ వాస్తవాన్ని కప్పిపెట్టి ఎన్నికల లబ్ధి కోసం దుష్ప్రచారం చేస్తుంది. వైకాపా కార్యక్రమాల్లో పాల్గొనకుండా ప్రజాసేవ మాత్రమే చేసే వాలంటీర్లను రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగిస్తుంది. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం పింఛన్దారులకు నెలకు రూ.4,000 పెన్షన్లు ఇంటి వద్దకే పంపిణీ చేస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి సెర్ప్, సీఈవో మురళీధర్ రెడ్డి గారు ఫించన్ల పంపిణీ సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోందని పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ తెలియజేశారు.

## ధ్యానంపై అవగాహన సదస్సు



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని శ్రీ జ్యోతి హై స్కూల్ నందు విద్యార్థులకు ఆధ్యాత్మిక ధ్యానంపై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. వైజాగ్ పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ సమస్త కు చెందిన సభ్యురాలు విజయలక్ష్మి ధ్యానం పై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువుపై ఏకాగ్రత ఉండాలంటే ధ్యానం చేయాలని అన్నారు అలాగే శరీరం బుద్ధి మనసును అదుపులో ఉంచుకోవాలంటే ప్రతిరోజు ధ్యానం చేయాలని చదివిన అంశాలను ఎక్కువ రోజులు గుర్తు పెట్టుకోవటానికి ధ్యానం ఎంతో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విడుదల లక్ష్మీనారాయణ, నాగ పెద్దిరాజు ,వెంకటపతి, శంకరయ్య ,రాజశేఖర్, కాటమయ్య ,రమేష్, లక్ష్మి, ధనలక్ష్మి ,షమీల, షబానా తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** బత్తలపల్లి మండల రెవెన్యూ కార్యాలయం నందు తాసిల్దార్ శివ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. పనుల పైన కార్యాలయానికి వచ్చే ప్రజలకు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని వారు త్రాగునీటి కోసం ఇబ్బంది పడకుండా సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ శర్మ, సి ఎస్ డి టి శారద, వీఆర్వో రాణా ప్రతాప్, వీఆర్ఏ నరసింహ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాద మృతులకు నివాళులర్పించిన సవితమ్మ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆదివారం ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన మృతులకు తెలుగుదేశం పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ నివాళులర్పించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన పుదుగుండ్లపల్లి గ్రామ నివాసి వాలంటీర్ అయిన వినోద్ మృతదేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అధైర్యపడవద్దని, అండగా వుంటామని వారికి తెలపడం జరిగింది. అనంతరం ఇదే ప్రమాదంలో మృతి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నాగప్ప మృతదేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఉత్తమ్‌రెడ్డి, బాలకృష్ణ చౌదరితో పాటు సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిక



**పరిగి, మేజర్ న్యూస్ :** మండలంలోని కొడిగెన హళ్లి పంచాయతీ పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 20 వైసీపీ కుటుంబాలు తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సోమప్ప ఆధ్వర్యంలో పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ తోనే న్యాయం జరుగుతుందని భావించి టీడీపీ పార్టీలోకి చేరిన వైసిపి పార్టీ నాయకులు బడుగు బలహీన వర్గాలకు అందరికీ న్యాయం జరిగేది ఒక తెలుగుదేశం పార్టీలోనేనని వైసీపీ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు, ప్రహ్లాద, లక్ష్మీపతి, మైలారప్ప, ఆర్ వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి, రమేష్, కేశవులు, నారాయణప్ప తదితర వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరిన మైనార్టీ నాయకులు మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ సమీవుల్లా, చాంద్ భాషా, ముజీబ్, మరియు భాస్కర్, నంజుండ, అశ్వర్థ, సీనప్ప, కాంత రాజు, గుడ్డంపల్లి నాగరాజు, వక్కల నాగరాజు, కుమార్, మైలారప్ప, దేవరాజు, శివప్ప, మంజునాథ్ మరియు తదితర కుటుంబాలు పార్టీలోకి చేరడం జరిగింది.

## సడ్లపల్లి శివాలయంలో మండల పూజ



**లేపాక్షి మేజర్ న్యూస్:**-మండల పరిధిలోని పి.సడ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో గ్రామ సర్పంచ్ అశ్వర్థ నారాయణ అధ్యక్షతన గ్రామ పెద్దలు ,ప్రజలు, భక్తుల సమక్షంలో పురోహితులు వేద మంత్రాల నడుమ హోమ హవనాలు నిర్వహించి ఘనంగా మండల పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ అశ్వత్ రెడ్డి, నీరు గంటి రవికుమార్, రాధాకృష్ణ, కృష్ణారెడ్డి, రాజప్ప, అంజయ్య, నీరుగంటి నాగరాజు, గోపి, సూరి, కొట్టిపన్న,జెకె ప్రభాకర్ గ్రామ ప్రజలు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే అత్తార్ వైసీపీలో చేరడంపై హర్షం



కదిరి,మేజర్‌న్యూస్ : మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా తెదేపాకు రాజీనామా చేసి, వైసీపీలో చేరడంపై ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర 5వ రోజు కదిరి పట్టణానికి చేరుకోగా.. సాయంత్రం కదిరి పట్టణంలోని అత్తార్ రెసిడెన్సి వద్ద మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున చేరుకొని సంబరాలు నిర్వహించారు. అత్తార్ చాంద్‌బాషాను ఎత్తుకొని.. అత్తార్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి జగన్ రాకకోసం ఆయనతో పాటు అను అనుచరులు ఎదురుచూడడం జరిగింది. ముఖ్యమంత్రి అత్తార్ రెసిడెన్సి వద్దకు బస్సు చేరుకోగానే.. మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా క్రేన్‌తో గజమాల వేసి స్వాగతం పలికారు. ఆపై సీఎం జగన్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ వైసీపీలోకి చేరడం జరిగింది.



## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట సమక్షంలో పార్టీలోకి చేరిక

కదిరి, మేజర్ న్యూస్ : గాండ్లపెంట మండలం లోని గాజుల వారి పెద్ద తాండ పంచాయ తీలోని నల్లగుట్ట తాండ మాజీ ఎంపీటీసీ వెంకట రమణ ఆధ్వర్యంలో సోమవారం వైసీపీకి చెందిన 15 కుటుం బాలు కదిరి టీడీపీ అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షం లో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారు భాస్కర్ నాయక్, సుధాకర్, రామకృష్ణ నాయక్, శ్రీకాంత్ నాయక్, ఎస్.హరి నాయక్, దీప్లా నాయక్, ఈ.భాస్కర్ నాయక్, ఎస్.బాలాజీ, ఎస్. ఆంజనేయులు, ఆర్.శ్రీనివాసులు, కే.వెంకటేశ్ తదిత రులను తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి కార్యకర్త పార్టీ విజయం కోసం పనిచేయాలని కార్యకర్తలకు, నాయ కులకు కందికుంట వెంకటప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సి.కొండయ్య, ప్రసాద్, కాకర్ల రవీంద్ర రెడ్డి, సభావత్ అంజి నాయక్, సాకే. పవన్ కుమార్, శ్వేతా, పవన్, గంగాధర్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## తెదేపా వెంటే ఉంటాం : వడ్డెర సంఘ నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజ కవర్గం లోని వడ్డెర లంతా తెలుగుదేశం పార్టీ గెలుపు కోసమే కృషి చేస్తామని పుట్టప ర్తి నియోజకవర్గ ఆర్గ నైజింగ్ కార్యదర్శి పల్లపు ప్రతాప్, నల్ల మాడ మండలం సంబంధించిన వడ్డెర పలువురు వడ్డెర కులస్తులు స్థానిక నాగుల కట్ట వద్ద సోమవారం విలేకరుల సమావేశంలో పేర్కొ న్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ గత సంవత్సర కాలం నుంచి ఎక్కడి నుంచో వచ్చి ప్రజల సమస్యలు తెలుసు కోకుండా వడ్డెరలను పట్టించుకోకుండా కేవలం టికెట్ల కోసమే ఆరాటపడుతున్నారని, అలా కాకుండా నియోజకవర్గంలో ప్రజలతో మమేకమై ప్రజల మధ్య ఉండి పార్టీ టికెట్ కోసం కొట్లాడితే బాగా ఉంటుందని కేవలం ఎన్నికల సమయంలో నియోజవర్గములకు వచ్చి తమకు టికెట్ కావాలనడం భావ్యం కాదన్నారు ఇదిలా ఉండగా కొంతమంది కొంతమంది ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో ఆ పార్టీలకు చేరడం తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారు కాదని పేర్కొ న్నారు. వడ్డెర్లందరూ తెలుగుదేశం పార్టీలోనే 90 శాతం మంది ఉన్నామని, పల్లె సింధూర రెడ్డి గెలుపు కోసమే ముఖ్యమం త్రిగా చంద్రబాబు నాయుడు చేయడం కోసం పుట్టపర్తి నియోజకవర్గం లో అన్ని గ్రామాలలో కలియతిరిగి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమం లో పుట్టపర్తి నియో జకవర్గం తెలుగుదేశం ఆర్గనైజింగ్ కార్యదర్శి పల్లపు ప్రతాప్ పి గంగులప్ప, పి.కృష్ణ, బి విశ్వనాథ్, కే.గంగరాజు , కె. రమణ, బి. శేఖర్, ఎస్. నారాయ ణ స్వామి, బి రాజు ఉన్నారు.

## పరిటాల సునీతమ్మ గెలుపు కోసం పని చేస్తాం

**– ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య అగ్గిడి మల్లయ్య**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీతమ్మ గెలుపు కోసం పని చేస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్గిడి మల్లయ్య తెలిపారు. సోమవారం అనంతపురం కురుగుంట, చిన్నం పల్లి, కామరపల్లి పంచాయతీలలో వివిధ కాలనీలలో ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీతమ్మ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మల్లయ్య ఎగ్గిడి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పరిటాల సునీతమ్మ గెలుపు కోసం అనంతపురం రూరల్ మండలం వ్యాప్తంగా ఉన్న వివిధ పంచాయతీలు, కాలనీలలో దళితులను ఏకం చేసి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. టిడిపి హయాంలోనే ఎస్సీ వర్గీకరణ అమలై ఎంతోమంది ఉద్యోగాలు పొందారాని, వచ్చే ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి వస్తే దళితులకు న్యాయం జరుగుతుందని మల్లయ్య తెలిపారు.



# విజయానికి చేరువగా పయనించండి..

**– అభ్యర్థి ఈరలక్కప్పకు సీఎం జగన్ సూచన**



మడకశిర మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా చేసుకొని క్షేత్ర స్థాయిలో వెళ్ళి ప్రజల్లో మమే కం అవుతు విజయం వరించే పాటు పడాలని మడకశిర నియోగవర్గ అభ్యర్థి ఈరలక్క ప్పకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సూచించారు. సోమవారం 5వ రోజు అనంతపురం జిల్లా ధర్మవరం ప్రాంతంలో జరిగిన బస్సు యాత్రలో భాగంగా వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీ కలిశారు. జన సమూహం నడుమ తొక్కిసలాటలో ఇరుక్కున్న ఈర లక్కప్పను సాక్షాత్తు జగన్నె చేయి అందించి తన ప్రచార బస్సు లోకి లాక్కువోడం విశేషం.ఈ సందర్భంగా నియోజక వర్గంలో ఐదు మండలాలలో పార్టీ పరిస్థితి వివరాలు ఆరా తీస్తూనే, స్థానికంగా వుంటు న్న పార్టీ శ్రేణులు సహకరిస్తు న్నారా లేదా అన్న విషయం అతని వద్ద అడిగి తెలుసుకు న్నారు. ఎన్నికలు జరగడానికి కేవలం 42 రోజులు మాత్రమే గడువు ఉందని ప్రజాక్షేత్రం లోనే వుండి కష్టపడి గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో వైకాపా ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ అభి వృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రజాభిమానాన్ని చూరగొ నాలని సూచించారన్నారు. కాల వ్యవధి 42 రోజులుం టున్న నేపథ్యంలో ముఖ్యం గా ప్రజల మధ్యలో ఉంటూ వైకాపాకే ఇటు వేసేలా వారి మదిని చూరగొని ఎన్నికల్లో విజయం సాధించే దిశగా ముందుకు వెళ్తూ ప్రచారం నిర్వహించి మంచి మెజార్టీతో మడకశిరలో మరో మారు వైకాపా జండా రెప రెప లాడేలా కృషి చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నట్లు అభ్యర్థి ఈరలక్కప్ప తెలియజే శారు.

# పార్టీ శ్రేణుల సౌకర్యార్థం ఎలక్షన్ క్యాంపెనింగ్ కార్యాలయం ఏర్పాటు

**– ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టరు సునీల్ కుమార్**

మడకశిర మేజర్ న్యూస్ : పట్టణంలోని పెనుకొండ రోడ్డులో వుంటున్న పార్టీ కార్యాలయంలో సోమవారం ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టరు సునీల్ కుమార్ , తన తండ్రి మాజీ ఎమ్మెల్యే ఈరన్న లు సంయుక్తంగా స్వహాస్తాలతో సోమవారం నూతనంగా ఎలక్షన్ క్యాంపె నింగ్ కార్యా లయాన్ని ప్రారంబించారు. త్వరలో జరుగనున్న శాసన సభ, పార్లమెంటు ఎన్నికల పోరులో భాగంగా టిడిపి కేంద్ర పార్టీ కార్యాలయం ఆదేశం మేర పార్టీ శ్రేణుల సౌకర్యార్థం ఎలక్షన్ క్యాంపె నింగ్ కార్యాలయాన్ని ప్రారంబించినట్లు ప్రారంబకలు తెలిపారు. ఈ సందర్భంగా తాలుత శాస్రోత్తంగా వేద పండితులు నిర్ణయించిన శుభముహుర్తాన సాంప్రదా య బద్దంగా క్యాంపె నింగ్ కార్యాలయాన్ని త్రికరణ శుద్ధితో ఎన్నికల్లో విజయాన్ని కాంక్షిస్తు అభ్యర్థి సునీల్, తండ్రి మాజీ ఎమ్మెల్యే ఈరన్న లు ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాదికా రిక కన్వీనర్ పాండురంగప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, మాజీ ఎంపిపిలు అశ్వత్తరామప్ప, బొజ్జప్ప, అరుణ ఆదినారాయణ, మాజీ మండల కన్వీనర్ రామాంజి నేయులు, తాలు కా రైతు సంఘం అధ్యక్షులు రాజ్ గోపాల్, ఈశ్వర్ సాగర్, నాగరాజు, ఉమ్మడి పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొ న్నారు.



# ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పింఛన్ల పంపిణీ ఆగకుండా చూడాలి

**– మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**



పుట్టపర్తి మేజర్ న్యూస్: సామాజిక పింఛన్ల పంపిణీ గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి పంపిణీ చేయాలని మాజీ పల్లె రఘునాథ్ రెడ్డి సోమవారం ఆయన పుట్టపర్తిలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓట్లు కోసం వైసీపీ పెద్దలు వాలంటీర్లు లేరనే సాకుతో పింఛన్ల పంపిణీని ఆపి ఆనిందను టీడీపీ అధినేత చంద్రబాబు పై వేసేందుకు వైసీపీ ముఠా భారీ స్కెచ్ వేసిందన్నారు. వాలంటీర్లు లేరనే సాకుతో గ్రామాల్లో వృద్ధులు, వితంతు, వికలాంగులు,ఒంటరి మహిళల పింఛన్లు పంపిణీ ఎట్టి పరిస్థితుల్లోనూ అగకుడదనే ఉద్దేశ్యంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎన్నికల కమిషన్‌ను ప్రత్యేకంగా కోరినట్లు పేర్కొన్నారు. పింఛన్ల పొందే ప్రతి ఒక్కరిలో చంద్రబాబు పై విష ప్రచారాన్ని తీసుకొచ్చి, ఎలాగైనా ఈ నెల పింఛన్లు ఆపి ఎన్నికల సమయంలో ఓటర్ల నుంచి సానుభూతి వచ్చేలా వైకాపా కుట్రకు తెర లేపింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లేదా ఎన్నికల కమిషన్ తక్షణం జోక్యం చేసు కొని రేపటిలోగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా అర్హులైన పింఛన్ దారులకు సక్రమంగా పింఛన్ డబ్బులు పంపిణీ కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ముదిగుబ్బలో జగన్‌కు అపూర్వ స్వాగతం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :**
ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం పేరుతో నిర్వహిస్తున్న రోడ్ షో సోమవారం ముదిగుబ్బకు చేరుకొంది. యాత్రలో భాగంగా 5వ రోజు బత్తలపల్లి మండలం నుంచి ప్రారంభమైన మేమంతా సిద్ధం మస్తు యాత్ర మండలం మీదుగా సాగింది. రోడ్ షోకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై బ్రహ్మరథం పట్టారు. స్థానిక బస్ షెల్టర్ వద్ద భారీ క్రేన్ సహాయంతో మల్లెలు మరువాలతో కూడిన గజమాలతో వైకాపాశ్రేణులు ఘనంగా సత్కరిం చారు. మండల పరిధి లోని రాళ్ల అనంతపురం క్రాస్ నుండి మలకవేమల క్రాస్ వరకు గల గ్రామాలలో ప్రజలు జాతీయ రహదారి ఈరుపక్కల బారులు తీరి జై జగన్ జై కేతిరెడ్డి అంటూ నినా దాలు చేశారు. మండ ల కేంద్రంలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి ప్రధాన రహదారిలో నిర్వహించిన రోడ్ షోలో రాష్ట్ర ముఖ్యమంత్రి బస్సు స్టాప్‌పై నిలచి రహదారికి ఇరువై పోలా గల ప్రజలకు అభివాదం చేశారు, ఉదయం 11 గంటల కు రావాల్సిన జగన్మోహన్ రెడ్డి నాలు గు



గంటలు ఆలస్యం గా వచ్చిన జగన్ను చూడటానికి వచ్చిన వేలాది ప్రజలు ఓపికతో నిరీక్షించారు.



పట్టణంలోకి జగన్మో హన్ రెడ్డి రాగానే వైకాపా శ్రేణులు టపాసులు పేల్చి నినాదాలు చేశారు. దారి పొడవునా పూలు చెల్లారు.

రాళ్ల అనంత పురంక్రాస్ వద్ద కొందరు మహిళలు తాము పండించిన వేరుశనగ పంటను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డికి అందించి తమ ఆనందం వ్యక్తం చేశారు, ఉదయం 11 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు పట్టణ వీధులు ప్రజలతో కిక్కిరిసి పోయాయి. కుమార్ అనే యువకుడు విద్యుత్ స్తంభం పై నిలచి నినాదాలు చేయడం అందరినీ ఆకర్షించింది. ఈ రోడ్ షోలో సీఎంతోపాటు బస్సు టాప్ పైన ధర్మవరం శాసనస భ్యులు కేతిరెడ్డి వెంక ట్రామిరెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీధర్ రెడ్డి, హిందూపురం పార్లమెంటు వైకాపా అభ్యర్థి శాంతమ్మ ప్రజలకు అభివాదాలు చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



## వైసీపీలో చేరిన టిడిపి నాయకులు

లేపాక్షి మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పలువురు నాయకులు అనేక కారణాలతో పార్టీలు మారడం సర్వ సాధారణంగా జరుగుతున్న నేపథ్యంలో లేపాక్షి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ హనుక్ అదేవిధంగా చంద్ర దండు రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్సార్ అహమ్మద్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. సోమవారం అనంతపురం జిల్లా సంజీవపురం స్టే పాయింట్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వారు వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వారికి కండువాలు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి తమను ఆకర్షించాయని,అందుకోసమే తాము తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,సత్యసాయి జిల్లా వైకాపా అధ్యక్షులు నవీన్ నిశ్చల్,వైకాపా ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ పాల్గొన్నారు.

## వైయస్సార్సీపీతోనే
# ముస్లింలకు సముచిత స్థానం
### – నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే ముస్లింలకు సముచిత స్థానం లభిస్తుందని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సైఫుల్ల బేగ్, జిల్లా వర్క్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి నియాజ్ అహ్మద్ పిలుపునిచ్చారు. నగరంలోని శ్రీనివాస్ నగర్ లో ఉన్న సదురుద్దీన్ మసీదులో సోమవారం మధ్యాహ్నం ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని మసీదు వెలుపల నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లింలకు పెద్ద ఎత్తున పదవులను కేటాయించి వారికి రాజకీయంగా ఉన్నత స్థాయికి చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పంచాయతీ ప్రతి మండలంలో ప్రత్యేకంగా మైనార్టీలకు కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలతో వారికి ఆర్థిక పురోభివృద్ధిని సాధించేలా కృషి చేసిన ఏకైక ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని తెలియజేశారు. రానున్న ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డికి తమ సంపూర్ణ మద్దతును అందించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొర్రపాడు హుస్సేన్ పీరా, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, కార్పొరేటర్లు రహంతుల్లా, నాయకులు రఫీ, గఫార్, జావీద్, నాయకులు పాల్గొన్నారు.



## నేటి బాలలే రేపటి సమాజం
# కరపత్రాల ఆవిష్కరణ..

పుట్టపర్తి మేజర్ న్యూస్: మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖలో అంతర్భాగమైన జిల్లా బాలల పరిరక్షణ సమితి ద్వారా బాల బాలికల



పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్ అరుణ్ బాబు

సంక్షేమం కోసం కరపత్రాలను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆవిష్కరించారు. సోమవారం ఆవిష్కరించిన కరపత్రాలను జిల్లా కార్యాలయాల్లోనూ డివిజనల్ స్థాయిలోనూ, మండల స్థాయిలోనూ, గ్రామస్థాయిలకు చేరవేయడం తద్వారా అందరికీ అవగాహన కలిగే విధంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్డిఏ. పిడి నరసయ్య, ఆర్ఆర్డబ్ల్యుఎస్ ఎస్సీ మల్లికార్జున, గ్రామ వార్డు నోడల్ అధికారి శివారెడ్డి, డ్వామా పిడి విజయ ప్రసాద్, సిపిఓ విజయ్ కుమార్, జిల్లా మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్లక్ష్మి కుమారి, జిల్లా అధికారులు , జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్ పాల్గొన్నారు.

# ఏప్రిల్, మే నెలలో అధిక ఉష్ణోగ్రతలు
### – వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి – కలెక్టర్ గౌతమి సూచనలు

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లా 2024 ఏప్రిల్, మే నెలలో అదిక ఉష్ణోగ్రత ఉన్నందున జిల్లా కలెక్టర్ గౌతమి ప్రజలకు ఎండ తీవ్రతకు గురి కాకుండా తీసుకోవల సిన జాగ్రత ల గురించి సూచించారు. నెత్తికి టోపీ పెట్టుకోండి లేదా రుమాల్ కట్టుకోవాలని, తెలుపు రంగు గల కాటన్ వస్త్రాలు ధరించాలన్నారు. వీలైనంత వరకు ఇంట్లో ఉండటానికి ప్రయత్నచడం, దాహం వేయక పాయిన తరుచుగా నీటిని తాగండి, ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్, ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగాలన్నారు.



### వడదెబ్బ లక్షణాలు..

తలనొప్పి తల తిరగడము, తీవ్రమైన జ్వరం కలిగి ఉండటం మత్తు నిద్ర ఫిట్స్, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి వడదెబ్బకు గురైన వారు సాదారణ స్థితికి రానిచో దగ్గరలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రా నికి తరలించాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వడగాల్పులు వీచే అవకాశం ఉన్నదని వాతావరణ అధికారులు తెలియచేశారు.

# విభేదాలు విస్మరిద్దాం.. విజయానికి పాటుపడదాం

**-గ్రామాలలో అభివృద్ధి శూన్యం**
**-రియలిస్టేట్ దందాలకు కేంద్రంగా మార్చిన వైకాపా**
**-ప్రశ్నించేవారిపై కేసులు**
**-తేదేపా కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మనలో ఉన్న విభేదాలు విస్మరించి పార్టీ విజయానికి పాటుపడుదామని పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రెండవ రోజున పార్టీ కార్యాలయంలో పాలసముద్రం, ఒడిగేపల్లి, మల్లాపల్లి, గోరంట్ల, రెడ్డిచెరువు పల్లి కార్యకర్తలతో కలిసి పంచాయతీల సమీక్షా సమావేశాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాత్కాలికంగా మనలో ఉన్నటువంటి విభేదాలను పక్కన పెట్టి పెనుకొండ కోటపై పార్టీ జెండాను ఎగురవేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇది తెలుగుదేశం కుటుంబ సభ్యులు బాద్యత అని ఆమె తెలుపుతు ఈ రాష్ట్రానికి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఆయన ముఖ్యమంత్రి కావడంపై మన పిల్లల భవిష్యత్తు, మన రాష్ట్ర భవిష్యత్తు, యువత భవిష్యత్తు ఆధార పడి వుందని ఆమె తెలిపారు. ఐక్యంగా ఉండి అద్భుత విజయాన్ని సాగిద్దామని, వైకాపా అరాచక పాలనకు అంతంమొందిద్దామన్నారు. పంచాయతీలలో ఎక్కడా వైకాపా అభివృద్ధి చేయలేదని, మన ప్రభుత్వం చేసిన అభివృద్దే వుంది కానీ, వీరి అభివృద్ధి లేదని, గోరంట్ల పట్టణాన్ని రియలిస్టేట్ దందాగా మార్చి సొంత పార్టీల నాయకులనుంచి కూడా దోచుకున్నారని, వారు కూడా ఈ పార్టీపై వ్యతిరేకతగా వున్నారని ఆమె తెలిపారు. ప్రశ్నిస్తే కేసులు వేయడం మినహా వైకాఎపా సాధించింది ఏమి లేదని, మా కార్యకర్త జోలికి వస్తే చూస్తు వుండేది లేదని ఆయన హెచ్చరించారు. సిద్ధం సిద్ధం అంటున్న జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఓడిపోవడానికి సిద్దంగా ఉన్నారని ఆమె యద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, నియోజకవర్గ మైనార్టీ కార్యదర్శి ఫిరోజ్ ఖాన్, మాజీ సింగల్‌విండో అధ్యక్షులు ఉత్తమ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేశ్, పాలసముద్రం మనోహర్, రాష్ట్ర వాల్మీకి కార్యవర్గ సభ్యులు బెల్లాల చెరువు చంద్ర, రెడ్డిచెరువు పల్లి శ్రీనివాసలు, బొబ్బిలిరామ్మోన్, వేణుగోపాల్, సోమశేఖర్, గంగిరెడ్డి, రామాంజినేయరెడ్డి, గంగిరెడ్డి, ఒడిగేపల్లి సర్పంచ్ నరసింహమూర్తి, పట్టణ అధ్యక్షుడు రఘునాథరెడ్డి, మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, చంద్ర, హంపయ్య, శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులుతో పాటు జనసేన నాయకులు పాల్గోన్నారు.

# ఉచిత పథకాల వల్ల ప్రజలు సోమరిపోతుల్లాగా మారారు

**- బీఎస్పీ అభ్యర్థి చిందనూర్ నాగరాజ్**
**- ధనికులు చేయడమే బిఎస్పి పార్టీ కర్తవ్యం**
**-ఆదరించండి అండగా ఉంటా**



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఉచిత పథకాలు అందించడంతో ప్రజలు సోమరిపోతుల గా మారుతున్నారని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజ్ అన్నారు. రాయదుర్గం పట్టణంలోని 23వ వార్డులో పార్టీ కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలకు రాష్ట్ర ప్రజలు బిక్షగాళ్లు కాదని ప్రజలు పెట్టిన బిక్షతో ప్రభుత్వాలు ఏర్పాటు చేసి అధిక డబ్బులు వసూలు చేస్తున్న ప్రభుత్వాలను మట్టిలో కలపాలని ఆయన అన్నారు. ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం మేలు చేయకుండా ఉచిత పథకాలు అందించడం, ప్రజలను బిక్షగాలను బిక్షగాలుగా చూస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో బీఎస్పీ పార్టీ అధికారంలోకొస్తే ప్రజలను ఎన్నో ఉపాధి కల్పన చేపట్టి, ప్రజలను ధనికులుగా చేస్తామన్నారు. బహుజన సమాజ్ పార్టీ ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేస్తున్నామని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో రాయదుర్గం ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. దుర్గం అభివృద్ధి చెందాలంటే బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థికు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. బడుగు బలహీన వర్గాలకు మేలు జరగాలంటే బహుజన సమాజ్ పార్టీ రాష్ట్రంలో అభ్యర్థులు గెలవాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ రాయదుర్గం ఇన్చార్జి ఉల్లిగప్ప, చైర్మన్ గొల్ల నాగరాజు, కనేకల్ చైర్మన్, బొమ్మనహాల్ చైర్మన్ శంకరమ్మ, గుంతకల్లు మంజుల నర్సింగ్ యాదవ్, ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

**- సిడిపిఓ వనజ అక్కమ్మ**



కుందుర్పి, మేజర్ న్యూస్ : బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత అని కంబదూరు సిడిపిఓ వనజ అక్కమ్మ ప్రజలకు పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని బేస్తరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డిటి స్వచ్ఛం దసంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ అందరి బాధ్యత అనే కార్యక్రమాన్ని ఆర్డిటి ఎటిఎల్ ఆదినారాయణ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కంబదుర్ సిడిపిఓ వనజ అక్కమ్మ మాట్లాడుతూ పరీక్షలు ముగిస్తున్నాయని, వేసవి సెలవులు ప్రారంభమవుతాయని, అనేక చోట్ల బాల్యవివాహాలు ప్రారంభమవుతాయని వాటిపై అవగాహన కార్యక్రమాన్ని కలిగించేందుకు ఏర్పాటు చేశామని పుస్తకాలు మోయాల్సిన వయసులో పిల్లలకు పస్తేలు మోసేలా తల్లిదండ్రులు నిర్ణయం తీసుకుంటున్నారన్నారు. బాల్య వివాహాలు చేసిన వారికి అందుకు సహరించిన, పెళ్లికి హాజరైన వారందరికీ చట్టం ప్రకారం రెండు సంవత్సరాలు జైలుశిక్ష లక్ష రూపాయల జరిమానా విధిస్తారన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100, 112లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినపుడే బాల్యవివాహ వ్యవస్థను రూపు మాపవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు సుధారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, అంగన్వాడి సిబ్బంది, మహిళా పోలీస్ వినోదమ్మ, చిన్నారులు పాల్గొన్నారు.

## హిందూపురం సమగ్ర అభివృద్ధికై
# పరిపూర్ణానంద స్వామి " సప్తపది"

**-సప్తపదిలో మొదటి అడుగు "గణేశ సరోవరం" అభివృద్ధి...**



**హిందూపురం మేజర్ న్యూస్:–** హిందూపురం ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో గణేశ మండపాల్లో పూజించిన గణపతి ప్రతిమలను నిమజ్జనం చేసే పవిత్ర స్థలం గుడ్డం చెరువు. పాలకుల అలసత్వం వలన ఆ చెరువు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడి, పవిత్రంగా పూజలందుకున్న గణపతి ప్రతిమలు పూర్తిగా నిమజ్జనం కాకుండా అశ్రద్ధ చేయబడుతున్నాయి. పరిపూర్ణానంద స్వామి సోమవారం నాడు గుడ్డం చెరువును సందర్శించి, ఇది శాస్త్రీయం కాదని దైవానికి జరుగుతున్న అపరాధమని సూచించారు. తగిన రీతిలో చెరువును శుభ్రపరిచి ఆధ్యాత్మిక శోభతో " గణేశ సరోవరం"గా తీర్చిదిద్దాలని, తద్వారా ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా హిందూపురం వాసులు తనకు అవకాశం ఇస్తే ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి "సప్తపది" అని ఏడు అంశాలు లక్ష్యంగా పెట్టుకున్నానని, అందులో తొలి అడుగుగా గణేశ సరోవర నిర్మాణాన్ని చేపడతానని వెల్లడించారు.తనను ప్రజాప్రతినిధిగా ఈ ప్రాంతవాసులు ఎన్నుకుంటే గణేష నవరాత్రుల్లో మండపాల నిర్వహణకు ప్రభుత్వ అనుమతుల బెడద పూర్తిగా సడలించే చర్యలు చేపడతానని, అలాగే రంగనాథస్వామి ఆలయానికి దాతలు విరాళంగా ఇచ్చిన 42 ఎకరాల భూమికి సమాంతరమైన ఆస్తి తిరిగి దేవాలయానికి లభించే చర్యలు చేపడతానని పత్రికా సమావేశంలో తెలియజేశారు.

# ప్రజలకు పెన్షన్ అందించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం

**- టిడిపి అభ్యర్థి కాలువ శ్రీనివాసులు**
**డబ్బులు లేక ప్రతిపక్షాలపై రుద్దడం విడ్డూరంగా ఉంది**
**ఒకటో తేదీ ప్రజలకు పెన్షన్ ఇచ్చే ప్రభుత్వం...**
**ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ప్రజలకు పెన్షన్ ఒకటో తేదీ ఇస్తున్నామని పత్రిక ప్రకటనలు చేసిన ప్రభుత్వం, పెన్షన్ ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలపై రుద్దడం విడ్డూరంగా ఉందని రాయదుర్గం టిడిపి అభ్యర్థి కాలువ శ్రీనివాసులు అన్నారు. టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో అస్తవ్యస్త పరిపాలన జగన్మోహన్ రెడ్డి జరుగుతుందని, పెన్షన్లు ఈ నెల సకాలంలో ప్రజలకు అందించడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని ఆయన మండిపడ్డారు. గతంలో ప్రజలకు పెన్షన్ ఒకటో తేదీ అందిస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం, ఇప్పుడు ప్రజలకు పెన్షన్లు అందించడం లేదని ఆయన అన్నారు. మార్చి సమయంలో బ్యాంకులు లేవా దీవిలు ముగుస్తున్నాయని, ఏప్రిల్ ఒకటో తేదీ బ్యాంకులు క్లోజ్ ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వంకు తెలియదా, ముందస్తుగా ప్రజలకు అందించే పెన్షన్ అందించకపోవడంతో, రాష్ట్ర ప్రభుత్వంతో పెన్షన్ దారులకు 1900 కోట్ల రూపాయలు ప్రభుత్వంతో ఉన్నాయా లేదా అనే ఆలోచన లేకుండా, ప్రజలను మభ్య పెట్టడం దారణమన్నారు. ఎలక్షన్ కమిషనర్ వాలంటీర్లను పెన్షన్ పంపిణీ బాధ్యతను తప్పించింది కాబట్టి, పెన్షన్ ఇవ్వలేకపోతున్నామని కుంటి శాఖలు వైసీపీ ప్రభుత్వం చెబుతుందన్నారు. ఐదు సంవత్సరాలు ప్రజలను అతి దారుణంగా మోసం చేసిన జగన్ మోహన్ రెడ్డి , ఇప్పుడు ఇంకా ఎంత మందిని మోసం చేయాలని ఇలాంటి కథలు అల్లుతున్నారని ఆయన మండిపడ్డారు. గత ఐదు సంవత్సరాల నుండి రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించకపోవడం, ఎన్నికల కోడ్ వచ్చే సమయంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, మహిళలకు ఆసరా డబ్బులు, అకౌంట్లో జమ చేస్తామని బటన్ నొక్కడం, ఇంతవరకు ఏ ఒక్క రూపాయి అయినా రైతులకు మహిళలకు డబ్బులు వచ్చాయా అని జగన్మోహన్ రెడ్డిని మాజీ మంత్రి కాల శ్రీనివాసులు విమర్శలు గుప్పించారు. వైసీపీ ప్రభుత్వం తప్పులు చేస్తుంటే, వైసీపీ నాయకులు ఆ తప్పులను బుజస్కందాలపై మోస్తూ, తెలుగుదేశం పార్టీ ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో ప్రజలకు డబ్బులు అందడం మాపై బుధుర చల్లడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఎక్కడ ఫిర్యాదు చేయలేదని, మాజీ ఎన్నికల కమిషనర్ రమేష్ కుమార్ ఫిర్యాదు చేయగా, వాలంటీర్ల ద్వారా పెన్షన్ అందించకూడదని, అధికారుల ద్వారా ప్రజలకు పెన్షన్ అందించాలని ఎన్నికల కమిషనర్ ఆదేశాలని, గమనించలేని ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలపై రాజకీయం చేయడం తగదన్నారు. ప్రభుత్వం డబ్బులు సిద్ధం చేస్తే సచివాలయ ఉద్యోగులు ప్రజలకు పెన్షన్ అందిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో డబ్బులు లేక, గత ఐదు సంవత్సరాల్లో ప్రజలను మభ్యపెట్టి, ఎన్నికల సమయంలో ప్రజలకు మేలు చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు అడ్డుకోవడంతో మేము ప్రజలకు పెన్షన్ అందించలేకపోతున్నామని చెప్పుకోవడం వల్ల రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, త్వరలో నీ నటనకు నాంది పలికే సమయం ఆసన్నమైనదని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు.



# నేడు ఇప్పేరు గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన..

## – మూడు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు

కూడేరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలో నేటి నుండి బిల్డోను రామనాథ శాస్త్రి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా రెండవ తేదీ మంగళవారం గణపతి పూజ గంగపూజ గోపూజ లతో పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం వాస్తు కలస్థాపన, అంకురార్పణ, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందన్నారు. మూడవ తేదీ బుధవారం ఉదయం ప్రాతఃకాల పూజతో కార్యక్రమం ప్రారంభమై మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం బొడ్రాయికి విశేష అభిషేకం, రాత్రి ఆణిముత్యాలు నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. నాలుగో తేదీ గురువారం ఉదయం బ్రహ్మ ముహూర్తాన గ్రామశిల విగ్రహ బొడ్రాయి ప్రతిష్టాపన, అలంకారము, బలి, పూర్ణాహుతి దర్శనం మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగం ఉంటుందని ఇప్పేరు గ్రామ పెద్దలు, గ్రామం ప్రజలు తెలిపారు.

# ఎస్టియు సమాచార స్రవంతి విడుదల..



సమాచార స్రవంతిని ఆవిష్కరిస్తున్న ఎస్టియు నాయకులు

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం కె ఎస్ ఆర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన మూల్యాంకన కేంద్రంలో ఎస్టియు సమాచార స్రవంతి ని విడుదల చేశారు. ఈ ప్రతులను మూల్యాం కన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర కౌన్సిలర్లు కృష్ణమోహన్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, మహమ్మద్ రఫీ, ఎస్ టి యు నాయకులు డేనియల్, సురేష్, మల్లికార్జున, ఇమామ్ సాహెబ్, నాగేంద్ర, ప్రశాంతి ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పీఎస్సీలో జరిగిన అక్రమాలపై

# కేసు నమోదు చేయాలి

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ఏపీపీఎస్సీ లో జరిగిన అక్రమాలపై పాత్ర ఉన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ కేసులు నమోదు చేయాలని తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు పట్టణ సీఐ కొండారెడ్డికి నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతూ ఏపీ పబ్లిక్ సర్వీస్ గ్రూప్ 1 పరీక్షలలో అక్రమాలకు పాల్పడ్డ ముఖ్యమంత్రి, చైర్మన్ ల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ఏళ్లుగా వేచి ఉన్న నిరుద్యోగులు గ్రూప్ 1 పరీక్షలకు హాజరై పరీక్షలు రాసిన తరువాత మూల్యాంకనలో భారీగా అక్రమాలకు పాల్పడి నిరుద్యోగులతో చెలగాటం ఆడుకున్నారన్నారు. ఇందులో ప్రభుత్వ కార్యదర్శి ఆంజనేయులు, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర కూడా ఉందన్నారు. సమగ్ర విచారణ చేయించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, నియోజకవర్గ అధ్యక్షులు ఓబులరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు కృష్ణారెడ్డి, వై మురళి చౌదరి, జిల్లా కార్యదర్శి గణేష్ చౌదరి, మహేష్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆటిజాన్ని అడ్డుకుందాం : డా. శ్రీలత

## – అంతర్జాతీయ ఆటిజం అవగాహన దినోత్సవం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : చిన్నారుల్లో ఎదుగుల సమస్యగా ఆటిజం వ్యాధి దాడి చేస్తుంది. అందరి పిల్లల్లా ఈ పిల్లలు ఉండరు. ఈ వ్యాధిని చిన్నతనంలోనే కొన్ని లక్షణాల ద్వారా గుర్తించొచ్చు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2వ తేదీన అంతర్జాతీయ ఆటిజం దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ రోజున ఆటిజంతో బాధపడుతున్న చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ ఫిజియోథెరపిస్ట్, కిమ్స్ సవీర, అనంతపురం డా. శ్రీలత మాట్లాడుతూ బిడ్డ పుట్టినప్పట్నుంచీ ప్రతీరోజూ ఏదో ఓ కొత్త విషయం నేర్చుకుంటారు. నిలబడడం, బోర్లా పడడం ఇలా ప్రతీది తల్లిదండ్రులకి ముచ్చటే. కానీ, కొంతమందిలో అలాంటి లక్షణాలు కనిపించవు. అందరి పిల్లల్లా వారు ఉత్సహాంగా ఉండరు. ఓ మూలన ఉంటారు. బాధపడుతుంటారు. ఆటిజం వ్యాధి లక్షణాలు ఏడాది లోపు నుంచే కనబడినా నాలుగేళ్ల వరకూ మనం గుర్తించలేం . ఈ సమయంలో వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. అలా కాకుండా ఉండాలంటే చిన్నవయసులోనే చిన్నారులను కాటేస్తున్న ఈ వ్యాధిని కొన్ని లక్షణాల తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

నేరుగా కళ్ళల్లోకి చూడలేరు. మనల్ని చూస్తూ మాట్లాడలేరు. ఇతరులతో కలవలేరు.. ఒంటరిగానే ఉండేందుకు ఇష్టపడతారు. తమకి ఏం కావాలో.. వంటి విషయాలను చెప్పలేరు. మాటలు కూడా సరిగా రాకపోవడం, చేసిన పనులనే మళ్లీ మళ్లీ చేస్తుండడం,



ఎక్కువగా ఏడుస్తుండడం, అడిగింది ఇవ్వకపోతే గీ పెట్టడం, ఏదైనా వస్తువుపై ప్రేమ పెంచుకుని దాని తోనే కాలం గడపడం, ఎలాంటి ఫీలింగ్‌ని కూడా ఎక్స్‌ప్రెస్ చేయలేకపోవడం, వచ్చే ప్రమాదాల గురించి తెలుసుకోకపోవడం, దెబ్బలు తగిలినా తెలుసుకోలేకపోవడం, పిలిస్తే పలకకపోవడం, శబ్దాలను పట్టించుకోకపోవడం లేదా చెవులుగట్టిగా మూసుకోకపో వడం, ఎవర్నీ చూసినా పట్టించుకోకపోవడం, పిలిచినా పలకకపోవడం, ఇలాంటి సమస్యలే కాకుండా మరికొన్ని సమస్యలు కూడా ఆటిజం సోకిన పిల్లల్లో కనబడతుంటాయి. వీటిని గుర్తించి ముందునుంచే జాగ్రత్త పడడం చాలా ముఖ్యం. మరీ ముఖ్యంగా పిల్లలతో మనం ఎక్కువగా కాలం గడుపుతూ వారితో మాట్లాడుతుంటే పరిస్థితిలో మార్పు వస్తుంది. వైద్యుడి సలహాల మేరకు చికిత్స తీసుకుంటూ మరిన్ని జాగ్రత్తలు పాటిస్తే సమస్య తగ్గుతుంది. ఇటువంటి సమస్యలతో బాధపడుతున్న చిన్నారులను ముందుగానే గుర్తించి వాళ్ల పనులు వాళ్లే చేసుకునే విధంగా కొన్ని ప్రత్యేకమైన శిక్షణలు అనగా ఆక్యుపేషనల్ థెరపీ, ఫిజియోథెరపి, బిహేవియర్ థెరపి, స్పీచ్ థెరపి చేయించాలన్నారు.

# ఇళ్ల పట్టాలు పొందిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు న్యాయం చేయాలి

## – పరిటాల సునీతకు ఎమ్మార్పీఎస్ నాయకుల విజ్ఞప్తి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామపంచాయతీలో సర్వేనెం. 41-1,41-3,41-బిలో ఇళ్ల పట్టాలు పొందిన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలకు టిడిపి అధికారంలోకొస్తేనే న్యాయం చేయాలని మాజీ మంత్రి, రాప్తాడు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీతమ్మకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్ వినతి పత్రం అందజేశారు. సోమవారం పరిటాల సునీతమ్మ ఎన్నికల ప్రచారంలో భాగంగా అనంతపురం రూరల్ మండలం కురుకుంట పంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీఅర్ దాస్ ఇళ్ల పట్టాలు పొందిన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సునీతమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిసిఆర్ దాస్ మాట్లాడుతూ కురుగుంట పంచాయతీలో 2010లో 278 మంది ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలకు 2010లో రెవెన్యూ అధికారులు పట్టాలి ఇచ్చారని, అయితే ఆ పట్టాలను రద్దు చేశారని రెవిన్యూ అధికారులు చెబుతున్నారని, ఆ స్థలాన్ని వైసీపీ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కలిసి కబ్జా చేయడానికి చూస్తున్నారని వివరించారు. గత నాలుగు ఐదు నెలలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో



ఇళ్ల స్థలాలు కాపాడుకునేందుకు అనేక పోరాటాలు చేస్తున్నామని అయినా ప్రభుత్వంలో చలనం రాలేదని వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే ఇళ్ల పట్టాలు పొందిన ఎమ్మార్పీఎస్ నాయకులకు, కార్యకర్తలకు న్యాయం చేయాలని ఆయన సునీతమ్మకు విజ్ఞప్తి చేశారు. సునీతమ్మ స్పందిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాప్తాడు ఇంచార్జ్ ఆకుతోటపల్లి అమర్, దామాజీ పల్లి నరసింహులు, దెబ్బల శ్రీరాములు, రామకృష్ణ, తిప్పన్న, రామంజి, కుమార్, చిరంజీవి, రామంజి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ విజేత ఆంధ్ర..

- మధ్యప్రదేశ్‌తో 12-2 ఆంధ్ర జట్టు విజయకేతనం
- వరుస విజయాలతో దూసుకెళ్తున్న ఆంధ్ర జట్టు
- అభినందించిన రాష్ట్ర సీఈవో వెంకటేశులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మార్చి 28 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు మహారాష్ట్ర రాష్ట్రం ఔరంగాబాద్ లో జరిగిన జాతీయ సబ్ జూనియర్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ బాలుర జట్టు అపజయము లేకుండా అప్రహతంగా విజయాలు సాధించి గ్రాండ్ ఫైనల్ నందు ఆంధ్రప్రదేశ్ బాలురు జట్టు మధ్యప్రదేశ్ పై12-02 తేడాతో విజయం సాధించి జాతీయస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా వెంకటేశులు సీ.ఈ.వో ఆంధ్ర ప్రదేశ్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ భారతదేశంలోని 21 రాష్ట్రాలు పాల్గొన్న ఈ టోర్నమెంట్ నందు ఆంధ్రప్రదేశ్ బాలుర జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినదని ఈ టోర్నమెంట్ మొత్తం అపజయం అనేది లేకుండా విజయాలతో దూసుకుని పోయి జాతీయ స్థాయి పోటీలలో ప్రథమ స్థానం సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను భారతదేశ స్థాయిలో చాటి చెప్పారని ఈ సందర్భంగా తెలియజేశారు. క్రీడలకు విశేషమైన ప్రాచుర్యం మరియు ప్రోత్సాహం కల్పిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, ఆర్డిటి అనంతపురం, జాతీయ సాఫ్ట్ బాల్ అసోసియేషన్, సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి సహాయ సహకారాలతో ఇంతటి ఘన కీర్తిని సాధించామని తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రవీణ్ అనౌకర్ సీ.ఈ.వో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా,



ఎల్. ఆర్ మౌర్య సెక్రటరీ సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, శ్రీకాంత్ తోరా ట్ ట్రెజరర్ సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, తవాల్కర్ జాయింట్ సెక్రెటరీ సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, వెంకటేశులు సీ.ఈ.వో సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, నాగేంద్ర సెక్రటరీ సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వీరి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ బాలుర జట్టు కు మెడల్స్ తో పాటు కప్పును బహూకరించారు. ఈ కార్యక్రమంలో జట్టు సభ్యులతో పాటు కోచ్ లు మహేష్ ,సింహాద్రి, లక్ష్మి, బద్రి, సురేష్ పాల్గొన్నారు.





## కనిశెట్టిపల్లి, కంబాళ్ళపల్లి గ్రామాల్లో సూపర్ సిక్స్ పథకాలపై ముమ్మరంగా ప్రచారం

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** తెదేపా అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలకు అందించనున్న సంక్షేమ పథకాలు సూపర్ సిక్స్ పథకాలుపై మండల పరిధిలోని కోడూరు పంచాయతీలోని కనిశెట్టిపల్లి, కంబాల్లా పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బేకరీ గంగాధర్, లింగప్ప, బండి నారాయణప్ప, సూర్యనారాయణ, పాల క్రిష్టప్ప, శ్రీదేవి తెదేపా నాయకులు ఆధ్వర్యంలో సోమవారం గ్రామస్తుల ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ, పార్లమెంట్ అభ్యర్థి బికె పార్థసారథి లకు ఓట్లు వేసి వేయించి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్ వుంటుందని, లేదంటే రాష్ట్రాన్ని జగన్ మోహనరెడ్డి రాష్టాన్ని అప్పులు పాలు చేసి దివాలా తీయిస్తారని పేర్కొన్నారు. అదే విధంగా హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యేగా నందమూరి బాలకృష్ణ ని ఎన్నుకుంటేనే అభివృద్ధి బాటలో నడుస్తుందని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణం ఏర్పడి అభివృద్ధి సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు, 18 సం, నుండి 59 సం వయస్సు గల మహిళలకు ప్రతి నెల రూ.1800లు, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, బీసీ డిక్లరేషన్ ద్వారా బీసీలకు రక్షణ కల్పించడం, 50 సంవత్సరాలకే బీసీలకు నెలనెలా రూ.4వేలు పింఛన్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చెయ్యడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## ఐసా విద్యార్థి సంఘం నుండి అబ్దుల్ ఆలం తొలగింపు..

**– సిపిఐ ( ఎం.ఎల్) ప్రిపరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నైనాలశెట్టి మూర్తి**



అనంతపురం అర్బన్, మేజర్ న్యూస్ : సిపిఐ ఎంఎల్ లిబరేషన్ అనుబంధ విద్యార్థి సంఘం ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఐసా నుండి జిల్లా కార్యదర్శి అబ్దుల్ ఆలం, జిల్లా కమిటీ సభ్యురాలు ప్రతిభ భారతి ఇరువురిని తొలగిస్తున్నట్లు సిపిఐ ( ఎం.ఎల్ ) ప్రిపరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నైనాలశెట్టి మూర్తి, జిల్లా కార్యదర్శి టీఎస్ వలి తెలిపారు. సోమవారం అనంత పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మాట్లాడారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘన, పార్టీ కట్టుబాట్లకు వ్యతిరేకంగా వ్యవహరించడం పార్టీ సహచరులపై బెదిరింపులు దాడులకు పాల్పడడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తూ అబ్దుల్ ఆలం ను తొలగిస్తున్నట్లు తెలిపారు.

## రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్ రఘును సన్మానించిన ఏడి పిఎస్ఏ

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురంలోని ఏడి పి ఎస్ఏ కార్యాలయంలో సైనిక్ స్కూల్, నవోదయ ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్లను ఉపాధ్యాయులను ప్రతిభ చూపిన విద్యార్థులను అనంతపురం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమం లో రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్ రఘుకు పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంగాధర్, వ్యవస్థాపక సి ఆర్ ఓ రవి చంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణా రెడ్డి, కోశాధికారి రామచంద్ర, నగర గౌరవాధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి జానకి రాములు, నగర సంయుక్తకార్యదర్శి, అను బుక్ సెంటర్ అధినేత రామనారాయణ పాల్గొన్నారు.




# తాగునీటి సమస్య పరిష్కరించాలని ఖాళీ బిందెలతో నిరసన



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మేజర్ పంచాయతీ కేంద్రంలోని తాగునీటి సమస్యతో గత నెల రోజులుగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వెనుక వీధులు న్యూ బాలాజీ స్కూల్ సమీ ప ప్రాంతంలో తాగు నీటి ఎద్దడి నెలకొ న్నట్లు ఆ ప్రాంత కాలనీవాసులు సోమ వారం ఉదయమే రోడ్డుపై ఖాళీ బిందెలు, రాళ్లు రోడ్డుపై ఉంచి మహి ళలు నిరసన వ్యక్తం చేశారు. దీంతో ప్రధాన రహదారి కావడంతో బస్సులు రాకపోకలకు అంత రాయం ఏర్పడింది బాలాజీ స్కూల్ సమీపంలో ఉన్న బోరుబావిలో నీరు లభ్యం కాకపోవడం చేత నీటి ప్రధాన సమస్య నెలకొన్నట్లు ఆ ప్రాంతవాసులు పేర్కొంటున్నారు. గత కొన్ని రోజులుగా సంబంధిత అధికా రులకు నీటి సమస్య ఉందని నెత్తి నోరు మెతుకున్న పట్టించు కోకపోవడం చేతనే రోడ్డుపై బైఠాయిం చేందుకు మహిళలు పూనుకున్నట్లు మహిళలు పేర్కొ న్నారు. ఎండాకాలం కావడం చేత పశు వులు ఇతరత్రా అవస రాల కోసం నాన్న ఇబ్బందులు పడుతు న్నట్లు మహిళలు వాపోయారు. ఎమ్మెల్యే సొంత మండలం అయిన నీటి సమస్య పరిష్కరించలేకపోవడం తో పలువురు మహిళలు రసరసలాడుతున్నారు. సర్పంచ్ సైతం నీటి సమస్యపై ఎన్ని మార్లు విన్న వించిన తమ సమస్య ను పట్టించుకోవడం లేదని మహిళలు వాపోయారు. మహి ళలు నిరసన వ్యక్తం చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ శశికళ , పంచాయతీ సెక్రటరీ జనార్దన్ రెడ్డి సమస్య ఉన్న ప్రాంతాలను పరిశీలించి ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేసి నీటి సమస్య తీర్చు తామని తెలిపారు. ప్రధానంగా న్యూ బాలాజీ స్కూల్ ముందర ఉన్న బోరు బావిలో నీళ్లు పూర్తిగా ఎండిపోవడంతోనే ప్రధాన సమస్య ఉన్న ట్లు వాళ్లు గుర్తించారు. ఈ విషయంపై సర్పంచ్ రామావత్ భారతి వివరణ కోరగా పంచా యతీలో నిధులు లేని కారణంగా నూతన బోరుబావి ఏర్పాటు చేయడానికి ఇబ్బం దులు తలెత్తినట్లు అంతేకాకుండా ట్యాం కర్ల ద్వారా సరఫరా చేయాలంటే ప్రభుత్వం నుండి అనుమతులు రావాల్సి ఉందని అందుకు స్థానిక శాసనసభ్యుడు స్పందించి నూతన బోరుబావి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# చైతన్యంతోనే మూఢ నమ్మకాలను అరికట్టవచ్చు

**– జెవివి రాష్ట్ర అధ్యక్షులు డా.ఎం.గేయానంద్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సమాజంలోని ప్రజల్లో నెలకొన్నా మూఢ విశ్వాసాలను తొలగించడమంటే అది ప్రజా చైతన్యం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా!!ఎం. గేయానంద్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో సంగమేశ్వర నగర్ లోని పీపుల్స్ లైబ్రరీలో సోమవారం మ్యాజిక్ షో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజల్లో నెలకొని ఉన్న మూఢత్వాలను భయాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది స్వామీజీల అవతారమెత్తి మాయలు మంత్రాలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, నిజం చెప్పాలంటే ఎటువంటి మాయాలు మంత్రాలు లేవని ఉన్నదంతా సైన్స్ ఒక్కటేనని సైన్స్ అంటేనే నిజమని ఆయన అన్నారు. అలాంటి మోసగాళ్ల నుండి ప్రజలను రక్షించవలసిన బాధ్యత జనవిజ్ఞాన వేదికకు ఉందని వీలైతే జిల్లా అంతట పర్యటించి విద్యాసంస్థలలో ఇలాంటి శాస్త్రీయ దృక్పథం కలిగిన మ్యాజిక్ షో లను నిర్వహించి విద్యార్థులను చైతన్యవంతం చేయాలని అప్పుడు మాత్రమే సమాజంలో నెలకొని ఉన్న మూఢ విశ్వాసాలను అరికట్ట వచ్చునని ఆయన ఈ సందర్భంగా తెలియజేసారు. అనంతరం కార్యక్రమంలో కళాకారులు ప్రసాద్, తిప్పేస్వామి సైన్స్ మ్యాజిక్ కళా ప్రదర్శనను ప్రదర్శించారు ఇంకా ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక నాయకులు డా.పి.ప్రసూన, జిలాన్, మసూద్ వలి, గాంగే నాయక్,రామిరెడ్డి, రామకృష్ణ, నూరుమహమ్మద్,మన్సూర్,శివ చరణ్,నరసింహా మూర్తి,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మనూరు జయరాంను గెలిపించుకుందాం..

**– టిడిపి వాల్మీకి సాధికార జిల్లా అధ్యక్షులు ప్రతాప్ నాయుడు**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** టిడిపి వాల్మీకి సాధికార జిల్లా అధ్యక్షులు ప్రతాప్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం తన క్యాంపు కార్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ నాయుడు మాట్లాడుతూ వాల్మీకులకు ప్రత్యేక స్థానం కల్పించి ఎన్ డి ఏ కూటమి ద్వారా వాల్మీకులకు ఒకటి పార్లమెంటు స్థానం ఆదోని, మంత్రాలయం, గుంతకల్లు, రాయదుర్గం నియోజక వర్గాల్లో నాలుగు ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు ఎన్డీఏ కూటమికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న వాల్మీకులందరూ ఎన్డీఏ కూటమి టిడిపిని గెలిపించుకునేందుకు కృషి చేయాలని కోరారు. గుంతకల్లు నియోజవర్గం గుమ్మనూరు జయరాంకు టికెట్టు ఇవ్వడం జరిగింది. అధిష్టాన నిర్ణయాన్ని సంపూ ర్ణంగా స్వాగతిస్తున్నా మని అన్నారు. మేమంతా హృదయపూర్వ కంగా తెలుగుదేశం పార్టీని గుమ్మనూరు జయరామ్ని గెలిపించుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పుడు ఉన్నటు వంటి సైకో జగన్ పార్టీని అంతమొం దించాలంటే రాష్ట్రం సుభిక్షంగా ఉండాలం టే ఈ కీస్టమైన పరిస్థితుల్లో చంద్రబాబుని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించు కోవాలని అప్పుడే రాష్ట్ర ప్రజలు బాగుంటారని అన్నారు. అధిష్టానం అభ్యర్థులను నిర్ణయిం చడంలో ఐదు సంవత్సరాల పాటు పార్టీకి పనిచేసిన జితేంద్ర గౌడ్ కి భరోసా కల్పించి పార్టీలో విభేదాలు లేకుండా పని చేసేందు కు కృషి చేసి ఉంటే బాగుండేదని అన్నారు. అయితే గతంలో గాదలింగప్ప, సాయినాథ్ గౌడ్ కుటుంబాలు పార్టీకి ఎన్నో సేవలం దించారని టిడిపి పార్టీకి పనిచేసిన వారిని అధిష్టానం కలుపుకొని ఇప్పుడైనా భరోసా ఇవ్వాలని కోరారు. గతంలో గాదలింగప్ప కుటుంబం నుంచి ఎంతోమంది పైకి వచ్చిన వారే అని ఆ కుటుంబానికి వైసిపి అవమానం మోసం చేశారని అన్నారు. ఈ విషయం ప్రజలందరికీ తెలుసని చైర్మన్ పదవి ఇవ్వకుండా మోసం చేశారని అలా టిడిపిలో జరగకుండా అధిష్టానం భరోసా కల్పించాలని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్తలు అపోహాలు వదిలి పార్టీని గెలిపించుకునేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వాల్మీకి నాగరాజు, బాలరాజు, మల్లికార్జున, వెంకటస్వామి, సోము, మురళి, మస్తాన్, మోషన్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగుబ్బ, కదిరిలో సీఎం జగన్ పర్యటన దృశ్యాలు




















